# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక




' సర్వజిత్ ' శుభాకాంక్షలు

**Visit TFAS Home Page http://www.tfas.net March – April 2007**


**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Satya Nemana**
**32 Orchard Avenue West**
**Holmdel, NJ 07733**



PRSRT STD
US Postage PAID
Permit# 1766

**Return Service Requested**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

8 Norton Road, East Brunswick, NJ 08816

# తెలుగు జ్యోతి

సంపుటి : 24 సంచిక : 2

మార్చి - ఏప్రిల్ 2007



**Board of Trustees 2006 & 2007**

**President**
*Ramakrishna Eleswarapu*
8 Norton Road
East Brunswick, NJ 08816
(732) 390-5776
president@tfas.net

**Vice-President**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-0509
vicepresident@tfas.net

**Secretary**
*V. Kumar Utukuri*
25 West Longview Road
Rockaway, NJ 07866
(973) 625-2190
secretary@tfas.net

**Treasurer**
*Rohinikumar Vemula*
1 Gina Court
East Hanover, NJ 07936
(973) 884-1633
treasurer@tfas.net

**Annual Events**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
srayapudi@gmail.com

**Youth Services**
*Premanand Nandiwada*
(732) 683-0827
neelun@yahoo.com

**Membership Services**
*Satya Nemana*
(732) 264-5756
membership@tfas.net

**IT Services**
*Anantha Sudhaker Uppala*
(732) 906-9460
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Pathanjali Kadiyala*
(609) 919-0680
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor:** **Murty P. Bhavaraju**, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: Murty Bhavaraju, 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Anantha Sudhaker Uppala - Production Support; Radha Kasinadhuni - Essays & Community News; Syamala Dasika - Stories; Vaidehi Sasidhar – Poems.
**Editorial Committee:** Ramakrishna Eleswarapu, V. Kumar Utukuri


## మా మాట

తెలుగు కళా సమితి సభ్యులకు తెలుగు జ్యోతి సంపాదకవర్గం తరఫున సర్వజిత్ ఉగాది శుభాకాంక్షలు. అమెరికాలో ఉగాది తె.క.స. కార్యక్రమం అయినప్పుడే అంటే April 14 న అన్నమాట. East Brunswick High School లో కార్యక్రమానికి వస్తారుగా!

ఈ internet యుగంలో అనేక web తెలుగు పత్రికలు వస్తున్నాయి. అందులో కొన్ని చక్కని రంగుల బొమ్మలతో, ఫొటోలతో చాల ఆకర్షనీయంగా ఉన్నాయి. అయితే మన తెలుగు జ్యోతిని ఇంకా పాత పద్ధతిలో black & white hard copy గానే ప్రచురిస్తున్నాం, 700 పత్రికలు మెయిల్ చేస్తున్నాం. మనం కూడా తెలుగు జ్యోతిని web magazine గా మార్చాలా అన్న ప్రశ్న వస్తోంది. మీరేమంటారు? Please email your preference to Bhavaraju@optonline.net: Prefer a hard copy; Prefer web magazine; Neutral.

ఈమధ్య కొంతమంది తెలుగు జ్యోతిలో అన్ని తెలుగు రచనలే, తెలుగు రానివాళ్ళకు చదవడానికి ఏమీ లేదు అన్నారు. ఈమాటు రెండు రచనలు ఇంగ్లీషులో ఉన్నాయి. మన పిల్లలు తెలుగు జ్యోతి చదవాలంటే కొన్ని రచనలు ఇంగ్లీషులో ఉండాలి. Parents: Please encourage your children to send articles related to cultural and other issues to Telugu Jyothi. We need a small English section in our magazine.

రాయడంలో ఆసక్తి ఉన్న పిల్లలను తల్లి దండ్రులు ప్రోత్సాహించి పిల్లల రచనలను తెలుగు జ్యోతికి పంపమని మా మనవి. పిల్లల రచనలు ఇంగ్లీషులోనే ఉండవచ్చు. పెద్దవాళ్ళు కూడా పిల్లల, సాంఘిక సమస్యలను చర్చించవచ్చు, తమ రచనల ద్వారా పిల్లలకు సలహాలివ్వవచ్చు. -- **భావరాజుమూర్తి**

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From the President/TFAS Information | 5 |
| సర్వజిత్ -- వేమూరి వేంకట రామనాధం | 7 |
| మెఱుపులు -- వేమూరి వేంకట రామనాధం | 9 |
| ఎదలో -- భమిడిపాటి కామేశ్వరి | 16 |
| గ్రహణ -- యేలూరిపాటి ఆంజనేయశర్మ | 17 |
| ప్రణతి -- జి.వి.ఆర్.కె. శర్మ | 19 |
| షవర్ - కొమరవోలు సరోజ | 21 |
| కల్పరు - శ్యామలాదేవి దశిక | 25 |
| బీటలుబారినభూమి - వసంతబాలమోహన్‌దాస్- | 26 |
| తెలుగు మహాసభలు - ఎస్.వి. రామారావు - | 28 |
| Learning Telugu - | 30 |
| నాజ్ఞాపకాలలో ఉగాది - వైదేహి శశిధర్ | 32 |
| కన్న పానం కదా - నారాయణ స్వామి - | 34 |
| India – Mohan Vallabhajosyula | 36 |


**ముఖచిత్రం: ఈశ్వరి**

See page 5 for advertisement donations. The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS

# Booming Investments!!

# Hyderabad Properties!

**PLOTS, FLATS, Independent Houses, LANDS**

**Commercial & Office Complexes**

**Lakshmi Realtors,** promoted by **NRIs from USA**, has been in the business since 1995 and made **excellent profits** for the investors. Our speciality and expertise is in **Hyderabad properties**

## *Hyderabad: The Most happening metropolis in India*

1. **Major MNC's: WIPRO, Infosys, GE, Dell, Satyam etc., are already set and planning very big expansions, creating hundreds of thousands of new jobs.**
2. **Here comes the Fab City & many others in IT, BPO, Education and Research.**
3. **The Wall Street Journal (The most prestegious business news daily in the world) identified *Hyderabad as the city to grow.***
4. **Home for ISB, IIIT, JNIDB, Dr. Reddy Labs,Bio-Technology Park etc.**

## *Invest in Hyderabad and get Profited !!!*

* Plots near new international Airport in Shamshabad at very reasonable cost. Please browse **www. lakshmirealtors.com** and click on the "plots near Shamshabad" for full information

***Maintanance of Properties in Hyderabad:** We do rent out, collect the rents and deposit in to your Bank Accounts for a small fee. **We protect your properties!**

***Correspond:***
***buy_sell@lakshmirealtors.com***

*Lakshmi Realtors*

*India:* 8-3-945/A/12 Nagarjuna Nagar,
Ameerpet, Hyderabad - 73, A.P., India
**Tel:** 1-248-432-1850 (VOIP)
or 011-91-40-66615573 /72

*USA:* 32969 Hamilton CT # G 100,
Farmington Hills, MI - 48334.
**Tel:** 1-248-324-0656.
or 011-91-40-66615573 /72

**Our website: www.lakshmirealtors.com**

# Global MD Services

*Security Camera's, IT, Medical Billing & More*



Lowest Prices Around!

## We specialize in:

- Security Systems installation
- Home Theater Systems installation
- Sound Systems installation
- DVR System installation
- Web Design

Free Estimates!

Quality Service!



www.globalmdservices.com

Phone: 732-616-5228
Fax: 253-660-5228
E-mail: victor.mitra@gmail.com

# Bayshore Ophthalmology, LLC

## Surekha Collur, MD, FRCS

**Board Certified Ophthalmologist**
**Fellowship Trained in Glaucoma**

**Introducing Our New Associate**

## Christopher Lutz, OD

**Therapeutic Optometrist**

**CATARACT * GLAUCOMA * EYELIDS**
**LASIK/PRK * MULTIFOCAL LENS IMPLANTS**
**Visit Our Onsite Optical Shop**
**Payment Plans for Lasik**
**Evening Hours and Saturdays**
**www.bayshoreophthalmology.com**
**721 North Beers Street, Holmdel (732) 264-6464**
**620 Shrewbury Ave, Tinton Falls (732) 842-2288**

## From the President......

సభ్యులకు పాఠకులకు సర్వజిత్ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. మనసమితి ఉగాది వేడుకలు ఏప్రిల్ 14న జరుగుతాయి. నాట్యప్రదర్శనలు, మిమిక్రీ, పసందైన తెలుగు భోజనం, స్వరలహరి వారి సంగీత కార్యక్రమం పిల్లలనీ పెద్దలనీ ఆకర్షించి అలరిస్తాయని - ఆశిస్తున్నాము.

ఫిబ్రవరి నెలలో శ్రీమతి అంగర గీత గారి వర్ధంతి సభ హోండెల్లో జరిగింది. మన సభ్యులు, హోండెల్ పురవాసులు, ఇతరభారతీయ సంస్థలు, పలువురు ప్రజాప్రతినిధులు ఆమెకు నివాళులు అర్పించి ఆమె హత్యకు కారకులయినవారిని కనుగొనటంలో జాప్యం గూర్చి ఆందోళణ వ్యక్తం చేసారు. ఆమె కుటుంబానికి, సంఘానికి న్యాయం చేకూర్చడానికి అవసరమయిన వనరులు అందచేయమని గవర్నరుకు ఉద్దేశించిన వినతిపత్రంపై అందరూ సంతకాలు చేసారు. వినతి పత్రాన్ని రెండు వారాల తర్వాత శ్రీ చివుకుల ఉపేంద్ర గారి సౌజన్యంతో గవర్నరుకు అంగర జయకుమారు స్వహస్తాలతో అందచేసారు. వారందరి జోక్యం వలన న్యూజెర్సీ ఎటార్నీజెనెరల్ జయకుమార్, ఉపేంద్రగార్లను తమకార్యాలయనికి ఆహ్వానించి అరగంట పైగా చర్చించి అపరాధపరిశోధనకు కావలసిన సౌకర్యాలు అన్నీ ఏర్పరుస్తామని హామీ ఇవ్వడం సంతృప్తిదాయకం. ఈవిషయంలో ఉపేంద్రగారి సహాయ సహకారాలు ప్రశంసనీయం.

మార్చి 24న TFAS, CMANA, TCC, HTCS చేతులుకలిపి నిర్వహించిన త్రిమూర్తి సంగీతోత్సవాలు ఘనంగా జరిగాయి. కాలయాపన, ఆలస్యం లేకుండా చాకచక్యంతో కార్యక్రమం నడిపిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు. వంగూరిలక్ష్మి గారి ఆద్వర్యంలో బ్రహ్మాండమైన భోజనం ఏర్పాట్లు అభినందనీయం. ఉత్సాహంగా పాల్గొన్న సంగీతోపాధ్యాయులకి, వారి శిష్యగణాలకు మా కృతజ్ఞతలు. అతితక్కువ వ్యవధిలో కౌతా శ్రీమంతినిగారు అనుభవవంతులైన కళాకారుల బృందాన్ని సమన్వయపరిచి "నౌకాచరిత్రం" సంగీతరూపకాన్ని ప్రదర్శించారు. అమోఘమైన సంగీతంతోపాటు గోడలపైన అలంకరణలు (కృష్ణలీలలు), డా. బండ్లమూడి ఆంగ్లానువాదం, కంప్యూటర్ ద్వారా ప్రదర్శన విశేషంగా సభికుల మనసులు రంజింపచేశాయి. అందరికీ ధన్యవాదాలు.

మనసమితి సునామీ భాదితులైన ఇద్దరు పిల్లలను ఆదుకొని విద్యావకాశం కల్పించే ఉద్దేశ్యంతో HELP Foundation కు విరాళం ఇచ్చిన విషయం పాఠకులకు గుర్తుండవచ్చు. ఈ విరాళం వల్ల 6 ఏళ్ళవయసున్న ఒక అమ్మాయి (ప్రవీణ) ఒక అబ్బాయి (శివ) 18ఏళ్ళు వచ్చేదాకా శారదాశక్తిపీఠం బడిలో చదువు ఏర్పాట్లు చేశారని ఫోటోలు, ప్రోగెస్ రిపోర్ట్ అందేయి.

డా. ఎల్లాప్రగడ సుబ్బారావుగారి పేరిట జరిపే వ్యాసరచన పోటీలకు అతితక్కువ స్పందన రావటంవల్ల సీతాల రామకృష్ణ గారు గడువు ఆగస్టు నెల చివరివరకు పొడిగించారు.

ఉత్తర అమెరికాలో విశ్వవిద్యాలయాల్లో తెలుగు భాష, సాహిత్యం, లలితకళలు, తెలుగువారి సాంఘిక రాజకీయచరిత్రల గురించి అధ్యయనం, పరిశోధనలకు అధ్యాపకపీఠాలు నెలకొల్పడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. అట్లాంటలో ఎమొరీ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలు ఈవిషయంలో చొరవ తీసుకొని ప్రజావిరాళాలు ఒకస్థాయికి వస్తే, తమవైపునుండి నిధులు ఇస్తామంటున్నారు. మన సమితి ఇందులో ఎటువంటి పాత్రవహించాలి, రట్‌గర్స్‌లో తెలుగు విభాగస్థాపనకి కృషి చెయ్యాలా --- ఈఅంశాలపైన మీఅభిప్రాయాలు పంపమని కోరుతున్నాను. ఇన్‌టర్నెట్ యుగంలో ప్రపంచంలో ఎక్కడవున్నా అన్ని విశ్వవిద్యాలయాలలోని గ్రంధాలయాలకి, పరిశోధనా వసతులు చేరువలో ఉన్నట్లేనని కొత్త పీఠాలు నెలకొల్పటానికి వ్యయప్రయాసలు అనవసరమని వాదనకూడా వుంది. మీరేమంటారు?

- రామకృష్ణ ఏలేశ్వరపు

**Advertisement Rates**

TFAS appreciates the support of advertisers to meet part of Telugu Jyothi publication expenses.
Annual Advertisement Rates:
Half page inside: $200 (one issue: $50)
Half & Half inside (half page ad and sponsor half page for articles): $300
Full page inside: $400 (one issue: $100)
Full page inside front or back cover: $500
Full page outside back cover: $600
Sponsorship without advertisement:
Full page per year: $200
Full magazine per issue: $600

Thanks for sponsoring full page for a year in Telugu Jyothi with a contribution of $200:
- ✓ Radha Narumanchi in honor Carnatic musicians.
- ✓ Vaidehi Sasidhar in memory of her grandmother Chepuru Saraswati Devi.
- ✓ Bharati Bhavaraju in memory of her parents Turaga Ramarao and Lalita.

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

**DR. SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

THIS PAGE IS SPONSORED BY PROGRESSIVE REALTY PARTNERSHIP

**PROGRESSIVE REALTY PARTNERSHIP**

**Dr. H. S. Gopalaswamy**
**33 King Arthur Ct., New City, NY 10956**
**Phone: (845) 708-0011**

**Mr. Venkaiah Dama**
**143-02 45th Ave. Flushing, NY 11355**
**Phone: (718) 886-1034**

INVESTING IN: MOTELS, STRIP MALLS LAND
RENOVATING AND/OR BUILDING MOTELS

SINCE 2003 BOUGHT AND PROMOTED FIVE VENTURES $15M
TWO VENTURES WORTH 20M IN PIPE LINES

SEEKS ASSOCIATES AND INVESTORS

**RETURNS**

**Associates**
Disbursement 8%/year
Tax benefits & Equity Build up
Capital gains

**Investors**
Corporate and personal guarantees
for principal with up to 10% return
Term two to three years

## సర్వజిత్

- వేమూరి వేంకట రామనాధం

క. అన్నియు జయించు కౌశల
మున్నది నీ కన్న కీర్తి యెదుగును గద, బ్ర
హ్మన్నయె యే నాడో కడు
చెన్నుగ నీ కొసగు సర్వజిత్ నామముతో. (1)

క. కడగి జయింపగ లేవా
పుడమిని గల పేదతనము భూతమ్మును, మా
యిడుమల మొసళ్ళు నిండిన
కడలిని గజమోక్ష గాథ కల్పింప గదే! (2)

క. బ్రదుకు తెరు వభాగ్యులకును
జితపడు నటు దినము దినము చేయగలేవా?
వెతల కతల చీకటిలో
జితముగ వెన్నెలల సొంపు చిందింప గదే! (3)

క. వచ్చుచు పోవుచు నుండెడి
మచ్చికగద యీ యుగాది మంతన మయినన్
మచ్చము మాయనిపండుగు
రచ్చ నొనర్పంగదే చిరమ్ముగ నేలనే! (4)

క. గలగల మనెడు శతఘ్నులు,
విలవిలమని తిండికవిసి వెతబడు కడుపుల్
సలసల మను నిడుముల సెగ
బలిసిన యీ పుడమి పాటు బాపు ముగాదీ. (5)

క. చేరిన తెనుంగు మిత్రుల
భూరి సమావేశ హర్ష భూయిష్ఠ రుతుల్
చేరును గదనీ చెవులను
శ్రీ రమ్య విలాస సిద్ధ చిన్మయ నేత్రీ. (6)

క. తీవెలు చెదరిన వీణా
రావములై సొలసి కలగు బ్రదుకుల గతిలో
నే వీసము వంతైనను
చేవనొసంగుదువీ సర్వజిత్, కాలధునీ. (7)

క. తుది లేని పరువులో నీ
యదనున మావైపు మొగ్గి నట్టి ప్రకృతి సం
పదవీవు, కల్ల జేయుమ
తుదిలేని వికాస ప్రాప్తి తులలేని పడిన్. (8)

---

(1) చెన్నుగ--అందముగా, ఒదుగును--సమృద్ధమగును

(2) కడగి--ప్రయత్నించి

(3) జితపడు--అనుకూలపడు, జితముగ--స్థిరముగ

(4) మచ్చిక-- ఆసక్తి, మంతనము--రహస్యము, మచ్చము--గుబులు

(5) అవిసి--పగలి, పాటు--ఆపద

(6) సిద్ధ--ఎడదెగని

**Aravind Doshi, M.D.**
(Gujarati & Hindi)

**Aparna Chandrasekaran, M.D.**
(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN

**PREVENTION IS BETTER THAN CURE**

*High Blood Pressure, Diabetes &
High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr.,
Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid &
most other Insurance Plans

**Office Hours:**
Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

**906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Rd & Park Ave)

**Tel: 908-822-2277**

# మెఱుపులు: ప్రకృతి, కవిత

-వేమూరి వేంకట రామనాథం

ప్రకృతి యన్నది భగవంతుడు కల్పించిన ఎత్తు తెలియని ఉన్నత సౌధం. భగవంతుని అటు ఉంచితే, అది స్వయం భువత్వం కల్గిన లావణ్యసంకలనం అని చెప్పవచ్చు. దాని తీరు దానిదే, దానిలో ఎదుగు బొదుగులు, వన్నెచిన్నెలు తాను కల్పించుకొన్నవే. సమయోచిత జ్ఞానం దాని సొత్తు. ఎపుడు వికసించాలో, ఎపుడు పరిమళించాలో తనకెవరూ చెప్పని ఆత్మ విజ్ఞానం. ఏ వాతావరణ పరిస్థితులలో ఏయే రూపంలో తన తీరు దిద్దుకొనవలెనో దానికి సహజ విదితమైన విజ్ఞానం.

పైగా ఏటేటా అది సాధారణంగా సర్వసమానంగా రూపం దిద్దుకొంటూ కాలం గడచిన బాటలో రంగులు మార్చుకుంటూ ప్రకాశిస్తూ ఉంటుంది. ఆనందం చిప్పిలిస్తూ, వసంతంలో క్రొత్త చిగురులు, పుష్పాలు కంటికింపు కలిగిస్తాయి. రోజులు గడచిన కొలది వేడి గాడ్పులు, వానలు, అత్యంత రమణీయమయిన వెన్నెలలు, దర్శనం ఇస్తాయి. ఇవి చూసి, పొంగి, ఆనందిస్తూ ఉండగానే ఆకులు రాలిపో మొదలు పెడతాయి; చెట్లు తాత్కాలికంగా సన్యాసం పూనినట్లు పూలు, ఆకులు, రంగులు వదలుకొని మోడుగా నిలిచి యుంటాయి. ఉత్తర దేశాలలో మంచు రాలి గుట్టలై నిలుస్తుంది. ఇది ఒక విధంగా ప్రజల కదలికలకు కొంత అవరోధం కలిగిస్తుంది – ఈ 2006 చివరి రోజులలో డెన్వర్ విమానాశ్రయంలో లాగా! దీనికి శోషిస్తూ ఉన్న ప్రదేశాలలోనే తిరిగి వసంతం క్రొత్త వెలుగులతో, వెన్నెలతో పొడగట్టుతుంది. తిరిగి యీ సాంవత్సరిక నాటకం మొదలు.

ఈ అనంత నాటకంలో ఇంకా మనం ఏకాంతగానో చూస్తూ ఆనందం పొందుతున్న మఱి యెన్నో విషయాలున్నాయి. కోకిలలు ఇతర పక్షి గాయకులు గాయిత్రులు గానంచేస్తాయి, మబ్బులుదట్టంగా పట్టినప్పుడు నెమళ్ళు పింఛం విప్పి నాట్యం చేస్తాయి. సంతోషం చిప్పిలిస్తూ వానలు పడే సమయంలో ఆకాశాన్ని వెలిగించే అతిసుందరమైన శంపాలతలు తళుక్కుమంటాయి. మనం మురిసి ఆనందిస్తూ ఉండగానే అవి తిరిగి యే మబ్బు లోగిలిలోనికో దూరిపోతాయి. కాని అవి మెఱసిన అరనిముసం మన పరిసరాలన్నీ ఎంత కాంతివంతంగా కనపడుతాయో, సద్బుద్ధి మానవహృదయంలో తటాలున విజృంభించినట్లు!

పూల గుత్తులలోనికి చొచ్చుకొని పోయిన తేనెటీగలు తను చిలిపితనం పరికరంగా మనకు వలసిన మకరందం పేర్చి తుట్టెలను నింపుతాయి. గుడ్లగూబలు మూలల నక్కి పక్షి గ్రుడ్లను, నిసుగులను కలవర పఱుస్తాయి. మహోన్నత దేహ పుష్టిగల ఏనుగులు చిన్ని ఆకృతిలో ఉన్న సింగం ఎదురైతే నిస్సహాయత ప్రకటిస్తూ గందరగోళం చెందుతాయి. అంతే కాదు నీటిలో అవి మునిగి నప్పుడు మొసళ్ళు వాటికి అపాయం కలిగించే భయం కలిగిస్తాయి.

మఱొక విధమైన ప్రకృతి స్వరూపం; సెలయేర్లు నదులు ప్రవహిస్తూ ఎత్తునుండి పల్లానికి దొర్లుకు పోతాయి. ఏ అడ్డు లేకపోతే, తన నీరు త్రోవలోనే ఆవిరి కాకపోతే అవి దూరాన ఉన్న సముద్రాన్ని చేరుకుంటాయి. అంత దూరం పారలే ఓపిక, చెమ్మ, లేకపోతే మధ్యలో ఏదో పెద్ద జలప్రవాహంలో ఐక్యం చెందుతాయి. ఆప్రవాహం పెద్ద నదిగా గర్విస్తూ ప్రవహించినా, చిరవకు ఏదో సముద్రంలో తుది నందుకుంటుంది.

ఇలా చెప్పుకుపోవచ్చును. ప్రకృతిలోని విశేషాలు లెక్కలేనివి. పైన క్రోడీకరించినవి కేవలం ఈ వ్యాసానికి ఉపోద్ఘాత ప్రాయమైనవి కొన్ని మాత్రమే.

ప్రకృతికి కవితకుగల అవినాభావ సంబంధం నామనసులో, నేను పద్యం వ్రాయ మొదలిడి నప్పటినుండి దృఢంగా నాటుకొని యుంది. పద్యం కవితకావటంలో ఒక ప్రధాన అంశమే ప్రకృతి. అయితే – నేను నా "నందనము" కావ్యంలో (133 పుట) వ్రాసినట్లు–

"ప్రతిదినము ఉదయిస్తూ ఉండే సూర్యుని బింబం కాదు కవిత్వం, ఏతెఱగున ఉదయిస్తున్నాడని నీకనిపించే స్ఫూర్తి కవిత్వం" ప్రకృతి అతివిశాలమయినది. అది చూడటంలోని వైశేష్యం లో ఉంది. అది కవితకు అంకురం కావటం. ఇది లేక, ఆ వ్రాత ఏవాతావరణ నివేదికగానో నిల్చిపోతుంది.

ఇదే వరుసలోని మఱి రెండు చరణాలను సూచిస్తాను; "ప్రకృతి సిద్ధముగ కుప్పలుగా పడి యుండే పులుగులు కాదు కవిత్వం, ఒక వాల్మీకికి శోకం గొల్పుతు క్రౌంచం పుడమిని పడుట కవిత్వం." "ఈతకు వీలగు మడుగున నిల్చిన జలములు కాదు కవిత్వం, లోతా ఊహకు తప్ప కన్పడని సరస్వతీ నిర్ఝరణి కవిత్వం".

అంతులేని ప్రకృతి సౌందర్యం శబ్దంలో ఇముడ్చటం శబ్దకర్త యొక్క ప్రతిభ మీద ఆధారపడి యుంటుంది. అది మఱెవ్వరి



Raja Kanukollu
Broker Associate

## Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

Century 21 Real Estate for Your World

***Meet Rajagopal Kanukollu.........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

**John Anthony Agency**
**1815 Oak Tree Road**
**Edison, NJ 08820**

**Office: (732) 906-2300, x13**
**Cell: (732) 762-1076**
**rajaedison@hotmail.com**

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

**Professional Service**

**Plan your next trip with us!**

**Best Fares**

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

గమనించటం. ఆ గమనికకు సార్థకమైన కవితా భావం లంకె వేయటం కవి చేసే పని. ప్రతిభావంతుడైన కవి అయితే, తన భావానికి ఆలంకె సహజంగానే కాకుండే, అందమైన మెడకు బంగరు గొలుసు వేసినట్లు ఉంటుంది. ఉన్న ప్రకృతి దృశ్యం అదే, కాని దానిని తన భావనాచాతుర్యంలో పొసగే కవిశక్తిని బట్టి, ఆ గొలుసులో అతి సున్నిత ప్రకృతి వైచిత్ర్యం భావనా నాట్యం చేస్తుంది, ప్రకృతిలో గల కవితా బీజం మఱింత ప్రస్ఫుటంగా చిరులతలలాగా, క్రమంగా గభీర వృక్షంలా పాఠకుని స్ఫురణాకాశంలో క్రమ్ముకు పోతుంది.

ప్రకృతిలో నిరంతరం జరుగుతూఉండే సంఘటనలలోని ప్రత్యేకత అవి చూచిన సాధారణ మానవునకు స్ఫురించకపోవచ్చు.

ఉదాహరణకు, గుడ్లగూబ నోటికి ఎన్ని పులుగులు బలి అయిపోతూ ఉండవు? ఈ సృష్టి సాధారణ దృశ్యం చూసిన కవికి, అది జరిగిన సందర్భం బట్టి, ఏదో విపరీతమైన భావం ఉత్పన్న మవుతుంది. తాను నిర్మించనున్న సారస్వత సంఘటనకు అది ప్రత్యేక సాన్నిహిత్యం కల్గినట్లు తోస్తుంది.

అశ్వత్థామ ఉగ్రుడై, కాదు క్రూరుడై, నిద్రిస్తున్న ఉప పాండవుల మీద కురికే ముందు ఇలాంటి ఘోరదృశ్యం చూస్తాడు.

ఒక "ఉలూకం" నిద్రిస్తున్న "కాకంబుల" నాలోకించి, కొన్నిటి కంఠముల్ నలువు గొన్నిటి కాళులు ద్రుంచు న్నగతం గొన్నిటి పక్షముల్ నఱుకు గొన్నిటి పొట్టలు వ్రచ్చు ....నిట్టుల నయ్యూలుకంబు రసం బెసగన్ వధియించె. (మహాభారతము, సౌ.1.18)

ఇది చూచిన అశ్వత్థామ "ఆచందం బొనర్పుటకు డెందంబు నుత్సాహంబు వొడమి పొంగె".

ప్రకృతి నుండి గ్రహించిన ఉపమా సౌందర్యం తన రచన లో తిక్కన ఎలా జొనిపాడో మఱి రెండు ఉదాహరణలతో సూచిస్తాను. కర్ణుడు, అభిమన్యుడు "ఇరువురు సంధ్యాసమయ సూర్యబింబ ప్రతిబింబములం బోలె నిలిచి"రట! (ద్రోణ పర్వము 2.96) ఇందులోని సార్థక్యం ఎంత నిగూఢంగానో ఉంది! వారిరువురిని "సూర్య ప్రతిబింబములు" గా వర్ణించటంలో వారికి గల వంశసంబంధం ధ్వనించటమే కాదు, అది "సంధ్యాసమయం" లోనివి అనటంలో మబ్బులలోకి దిగే బింబానికి ఇక ప్రతి బింబము కూడ ఉండదు, అని ఆయిరువురి అంతము సూచించ బడింది. పైగా, ప్రకృతిలోని సాధారణ విషయాన్ని - సూర్యాస్తమయాన్ని- తిక్కన ఎలా వర్ణించాడో చూడండి; కర్ణుడు పడిపోయినాడు; అతని "సముద్దీపమైన తేజంబు వారిజాప్త బింబంబు సొచ్చినంత" "విషాదంబొంది తొలగు మాడ్కి గ్రుంగె నర్కుండంతన్". (క.3.368) అంతేకాదు, సూర్యుడు "నిజకరముల"తో కర్ణుని "కరుణ పెంపున నంటుట కారణముగ బాధన స్నాన మొనరింపబోవు నటుల పరజలనిధిలోనికి నరిగె నినుడు" (క.3.369) సూర్యుడు తండ్రిగా ప్రవర్తించిన చిత్రం ఇది!

ఇలా చెప్పుకు పోవచ్చునుగాని, మఱొక చిన్న కవితా సౌందర్యాంశం మాత్రం సూచిస్తాను. కర్ణుని తల క్రింద పడింది, అది "కాడ బాసిన కమలంబు కరణి బొలుచు" నట. సాయంతనం సూర్యుని అస్తమయంతో మాత్రమే ఆకమలం వాడి పోలేదు, "కాడ" యే తునిగింది. ఇక దానికి తిరిగి వికసనం లేదు.

ప్రకృతిలోని సహజ పరిస్థితులను తన రచనాసందర్భోచితంగా వర్ణించటంలో కవి యొక్క భావనా నైశిత్యం గోచర మవుతుంది. కేవలం ప్రకృతిలోని చూడదగిన అందాన్ని వర్ణిస్తూ దాని వెనుక దాగియున్న ఆధ్యాత్మికతను సూచించే ఒక ఉదాహరణ ఇక్కడ సంర్పిస్తాను. స్విట్జర్ లాండు "లోయలపాయల" వర్ణిస్తూ - నేనా ప్రదేశంలో 1951 లో పర్యటించినప్పుడు - వ్రాసిన సీసం నాలుగు చరణాలు:

సీ. దూరాన కొండ బంగారు గోపురముల
యెండ రేకుల తళ్కు తెగయు నిపుడు
నిశిత భాస్కర మయూఖ సహస్రముల్ చింది
వడిముడి నిటు నటు పర్వు నిపుడు
గఱుకు కొండల నఖక్షతి కోర్చి పయనమౌ
ప్రౌఢ నీరద తతి క్రమ్మునిపుడు
మొగిలు పగిలి కొండ మొగిజారి తరువులు
విదలించు కంకణ వితతి నిపుడు.

అయిన పిమ్మట ఈ ప్రకృతి దృశ్యం నాలో ప్రేరేపించిన ఆలోచనా తరంగాలను ఇలా గీతంలో సమీకరించాను.

గీ. అమర సౌందర్య రేఖల కాలయమ్ము
వేలుపులు డిగ్గు నర్తనశాల యిద్ది
సత్యసుందరశివ గవేషణము దక్క
తావు లేదొండు భ్రమలకీ తావు నందు.

(నందనము - పుటలు 85-86)

ఇలాగే మనస్సులో దాగి యున్న మఱొక ఆధ్యాత్మిక గవేషణాంశం "ఈ రేయి" అన్న గేయంలో చందమామ నుద్దేశించి బయలు పఱచాను.





## *Tulip Travel*

**Ph. (973) 457-5450; fax: 908-879-8620; tuliptravel@gmail.com, www.tulipfly.com**

**Please call us and enjoy hassle free holidays to exciting destinations.**

**Crusie Packages, International and Domestic packages**
**to Caribbean, Mexico, Hawaii, Europe, Canada, Australia, New Zealand, China, and USA.**

**Airline, Hotel and Car reservations at all the destinations.**

**Call**

**Anita**

**Please make use of our professional services the next time you are making vacation/travel plans.**

**5 Heath Dr, Chester NJ 07930**

**NJ / NY Properties**

Residential and Commercial

For our Latest Rates Visit:

**www.columbiamtg.com**



**Contact: Anil Agrawal**

Most trusted name in business for 14 years!!

No Surprises at Closing. Guaranteed!!

**(609) 799-5639**

E-mail: loan@columbiamtg.com

5 Brians Way, Princeton Junction, NJ 08550

Licensed Mortgage Banker, NJ Dept. Of Banking & Insurance. Registered Mortgage Broker, NY Dept. of Banking.

ఈరేయి తెల్లవారని రేయి చేయరా
రేరాజ చందమామా చందమామా;
నీచిలిపి వెన్నెలల చలువందనమ్ములో
గడుసు గడియల గంతు బిగియించి వేయరా;
నిను వీడిపోలేను నను వీడిపోరాదు
ఈపాల తరగల్ల లోతుల రసేనురా;
నేను నీలో చేరి నీవు నేనయి పోయి
నీయనంత జ్యోత్స్న నావంతు చేయరా;
నాలో సదృశ్యమై దాగిన వెలుంగులో
ఆరిపోవని ఫుల్ల ధగధగ చిల్కరా"

("నందనము", పుట 176)

ఇక్కడ కూడ ప్రకృతి ఒక సహజ సాధన. కాని దాని విశ్లేషణ, సమాపన నా మనసున కనుగుణంగా సమీకరించాను.

ఇందులోని ఆధ్యాత్మికతా స్ఫురణ లోపిస్తే, పై "పాయలు" కేవలం నీటి కాలువలుగాను, చందమామ ఏదో కొంతసేపు కనపడుతూ భూమి చుట్టూ తిరిగే వస్తువుగాను మాత్రమే ఉండిపోతాయి.

ప్రకృతి వర్ణనలో సాంఘిక స్పృహకు కూడ ఎంతో తావు ఉన్నదని సూచించే నాగీత మొకటి సమర్పిస్తాను. నిన్న రాత్రి చూచిన ఇంద్రధనస్సు "ఏదీ" అన్న ఊహానేక విధాల చిత్రించిన 48పంక్తులలో సాంఘిక స్పృహ నిబిడంగా చిప్పిలించే కొన్ని పంక్తులు క్రింద ఉటంకిస్తున్నాను.

ఉడుకు నెత్తురుల వేడి యూర్పుతో
ముడుచుకు పోయిన కండ బలంతో
విడివడు కోర్కెల ఒడుదుడుకులతో
పిడచట కట్టిన గొంతుదడలతో
గడియారం వెక్కిరింత వడిలో
మడమలు త్రొక్కుకు వడిగా ముందుకు
నడచే శ్రామిక బృందం చిందుకు
తడికన్నుల దివిజుల లాలనగా
ముడివడు ఆసల ములుకు తళుకుగా
పొడమిన ఆఇంద్ర ధనుస్సేదీ?

("నందనము", పుట 205)

ప్రకృతి ని కవితగా మార్చిన ఒక యిటీవలి ఉన్నత ఉదాహరణం శ్రీవిశ్వనాథసత్యనారాయణ వ్రాసిన "కిన్నెరసాని పాటలు" కిన్నెర నడకను, ఆగరాని పొరలుటను, వర్ణిస్తూ అక్కడి నది యొక్క ప్రాకృత సౌందర్యం, దైనందినం, కలిగే భౌతిక పరిణామాలు కవితా గర్భితం చేసి వ్రాశారాయన. పవలు, రాత్రి, వసంతం మొదట శిశిరం దాకా ఆ వాగు సాగిన తీరు అనన్య సాధ్యంగా ఆయన కవితా స్ఫురితం చేశారు.

ఉదాహరణలను ముగించే ముందు "తెలుగు జ్యోతి"లో ప్రచురింపబడే శ్రీమతి వైదేహీ శశిధర్ వచన కవితలలో దాదాపు ప్రతి పంక్తిలోను దర్శన మిచ్చే ప్రకృతి సంబంధ మైన సందర్భాలను పేర్కొంటాను.

అప్పుడప్పుడు ఏదో అవ్యక్తమైన భావం పావురాయి
రెక్కల చప్పుడై గుండెగోడలపై ప్రతిధ్వనిస్తుంది.
తర్కపు పదునైన ఖడ్గంతో అస్పష్టపు మంచుతెరలను
ఒక్కొటొక్కటిగా విశ్లేషించినపుడు కొందరి ఆలోచనలు
శమంతకమణులై ప్రకాశిస్తే
మరికొందరి ఆలోచనలు గుడ్డి గవ్వలై గలగల లాడుతాయి"

(తె.జ్యో. మే-జూన్ 2006 పుట. 32)

"వేసవిలో ఒక రోజు" ను వర్ణిస్తూ ఈ రచయిత్రి ప్రకృతిని ఇలా పదస్థం చేస్తుంది.

ప్రభాతం గోరింట రంగును అద్దుకుంది
మందారంలా ఉదయించిన సూర్యుడు
విచ్చిన మొగలి పూవులా నవ్వుతూ
అంతలోనే వజ్రాల కిరణాల్ని వెదజల్లాడు
ముళ్ళపొదలాంటి మధ్యాహ్నం
బూడిదరంగు బద్ధకాన్ని కప్పుకొంది.

(తె.జ్యో. జూలై-ఆగష్టు 2006, పుట.17)

ప్రకృతికి కవితకు గల సంబంధం మనసుకు ఆత్మకు గల సాన్నిహిత్యం లాంటిది. మనసులో ఏదో ఒక ఊహ, లేక ఆవేశం ఉన్నట్లే ప్రకృతి లో ఏదో ఒక చిత్రం గమనించదగినది. ఉంటుంది. కాని మనసులోని ప్రతి ఊహకు ఆత్మలో తాదాత్మ్యం ఉండదు; అది కల్పించు కొనగల శక్తి, విజ్ఞాన లేశం మనలో ఉండాలి. అప్పుడు కాని, మన మనసులోని తలపులకు, ఆత్మకు దగ్గఱతనం ఏర్పడదు. అది ఏర్పడినపుడే మన మనసుకు లౌకిక సంపర్కం నుండి పావిత్ర్యం పరిధికి ఉత్తీర్ణత కలుగుతుంది. అలాగే ప్రకృతిలో దాగి యున్న భౌతిక వైశేష్యాల నుండి అంతకు మించిన అంతస్సౌందర్యమును ఉపమా-ఔచిత్యమును, మానవ జీవిత సందర్భాలకు వర్తించే

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P
(Female Doctor)
**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* | *Well Visits* | *Immunizations* | *Sick Visits*
*School Physicals* | *Sports Physicals* | *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**



## Asalatha "Asha" Vikuntam
Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**
**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

సూచనలు, సమానత్వాలు, గుణపాఠాలు, అనుభవతరంగాలను పసిగట్టి అక్షరాల కూర్పులో అందం కలిగించ గలిగింది కవిత. ఆఅక్షరాలు కాదు కవిత, వాటి నిఘంటు - అర్థం మించిన భావం కవిత. ఇది చిల్కటానికి కొలలేని క్షీరం వంటిది ప్రకృతి. అయితే అదిచిల్కటంలో కొన్ని రసవంతమైన ప్రజ్ఞలు మాత్రమే కవిత్వ మనే వెన్నను కలిగిస్తాయి.

ఈ వ్యాస సమాపనం ఏమంటే: అందఱకు ఎదురుగా అనేక రూపాలలో నిల్చియున్న ప్రకృతి కవి దృష్టిలో కవితకు ఉత్సాహం కలిగిస్తుంది. ఈ దృష్టిలేని వారికి అది వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, నక్షత్ర శాస్త్రం మొదలయిన విజ్ఞాన వృత్తాంతాలను తెలియ జేసే సహజ పరిస్థితి సంపుటిలా మాత్రమే గోచరిస్తుంది. కవితా దృష్టం గల వారి దృష్టిలో వాటిలో ఎన్నెన్నో మానవ జీవితానికి అన్వయించే విశేషాలు కపడతాయి.

"వ్రాయాలని భీష్మించుకు గంటం గీసిన గాటులు కాదు కవిత్వం
రేయి నడుమలో గుండెదురుతూ నినదించే సరిగమలు కవిత్వం
ఉన్నదున్నటుల చంధస్సాధములో నెక్కించుట కాదు కవిత్వం
ఎన్ను కొన్న కలితోక్తి ధ్వనించి ప్రసన్నత కూర్చే పదము కవిత్వం

("నందనము" - పుట.133)

ప్రకృతి యన్నది సర్వత్ర నిల్చియుంది. దానిలో కవితా యోగ్యమైన తళుక్కును గమనించ గల్గటం, దాని నుండి మానవ జీవితానికి అన్వయించే అగాధ విషయాలను రసవంతంగా సౌందర్య ఫుల్లంగా అల్లగల్గటం కవిత పని. అది గమనించి ఆనందించగల్గటం మేధావంతుడైన చదువరి పని.

మన పూర్వు లెన్నడో సూచించారు కావ్యరచనలో ఇముడ్చ వలసిన వివిధ వర్ణనలు. అప్పుడది సమగ్రంగా ఉండగల దని వారి భావన. పైగా కావ్యానికి విషయ బాహుళ్య స్పృహ కూడ కలుగుతుంది. ఋతు, సింధు, నగ... ఆది విషయాలలో ప్రకృతికి సంబంధించినవి చాలా ఉన్నాయి. ఉ: నగము, ఋతువు, ఇనుడు, శశి, వనము, మధు మొదలైనవి. ఈ విధమైన సూచనలోని అంతస్థిత -అభిప్రాయ మేమంటే రచనలో ప్రకృతిని గూర్చి చెప్పదగిన ఆవశ్యకత ఉన్నదని వక్కణించటమే. అయితే ఈ వ్యాసంలో పైన సూచించినట్లు ప్రకృతిని ఉన్నదున్నట్లు ఛాయా చిత్రం తీయటం కాదు, చిత్రంలోని కుతూహలకర విషయాలను కవితా భావ నిశితం చేయాలి. అప్పుడే ప్రకృతి కవితకు దోహదమవుతుంది.

## విశాఖలో సాహిత్యోత్సవాలు

వేమూరి చంద్రావతీ రామనాథం చారిటబుల్ ట్రష్టువారి సాహిత్య వారోత్సవాలు ఈ జనవరి 18 నుండి 24 నాలుగు వరకు విశాఖ పట్టణంలో దిగ్విజయంగా జరిగాయి. వివిధ పత్రికాప్రతినిధులు, సిటీ కేబిల్ విజన్ వారు ప్రశంసార్హమైన ఈ కార్యక్రమానికి చక్కటి న్యాయాన్ని చేకూర్చారు.

శ్రీ పి. వి. కృష్ణయ్య గారు, శ్రీ రంగావజ్ఝల మురళీధరరావుగారు, డా. డి. వి. సుర్యారావు గారు, శ్రీ ఇ. విశ్వనాధ రెడ్డి గారు, శ్రీ ఎన్. రామకృష్ణ రావు గారు, శ్రీ వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి గారు, డా. రాజేశ్వరి శంకరన్ గారు, శ్రీమతి బి. వైజయంతి గారు శ్రీ మంగు శివరామ ప్రసాసు గారు మొదలైన వారిచక్కటి ఉపన్యాసలతో, పద్య పఠనము, పద్యరచనాపోటీల విజేతలకు బహుమతి ప్రదానాలు మొదలైన విశేషాలతో వారమంతా అతి ముచ్చటగా చక్కటి ఉత్సవంలా జరిగింది.

వీటిల్లో ప్రత్యేకించి పేర్కొనాల్సిన విషయం - ప్రసన్నభారతి పత్రికా సంపాదకులు శ్రీ కొండేపూడి సుబ్బారావుగారు పరపరంపరగా వస్తున్న పద్య రచనా సాంప్రదాయం కాలగమనంలో అదృశ్యం అయిపోకుండా, తరువాతి తరాలలో పరపతి సంపాదించుకునేటట్టు చూడాల్సిన బాధ్యత, పెద్దలకు, తల్లిదండ్రులకు ఉన్నదని తెలియజేసారు. ఈ లక్ష్యసాధనకు నాందిగా ప్రసన్న భారతి పత్రికా ప్రచురణ సంస్థవారు ఉచిత పద్యరచనా శిక్షణ కేంద్రము నడుపుతున్నామని తెలియజేసారు.

వేమూరి చంద్రావతి రామనాథం చారిటబుల్ ట్రష్టుద్వారా వేమూరి రామనాధంగారు చేస్తున్న సాహితీసేవ గణనీయమైనది. మనకందరికి ఆప్తులు, సాహిత్యోపాసకులు, సాహిత్యపోషకులు అయిన శ్రీ వేమూరి రామనాధంగారికి తెలుగు కళా సమితి వారి హృదయ పూర్వకాభినందనలు.

# Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla espanol, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances


## ఎదలో

ఎద ఎదలో - సొదలుండు
సొది జెప్పి - ఎదుటివారిని
వేధించబోకు,
సొదలూ, రొదలూ
ఎదలో దాచి
పెదవి దాటనీక
అధరాల చిర్నవ్వు
చిందించి
ఆహ్లాదపరచు అందరినీ.
మధ్యతరగతి మనిషి
చాలీ చాలని రాబడి
చే బదుళ్ళ రాపిడి
చింతావంతల ఒత్తడి
చేదు అనుభవాల సవ్వడి
పిల్లపాపల
విద్యావినోదాల వరవడి
పెళ్ళిళ్ళు, పేరంటాలు
కట్నకానుకల కిరికిరి,
మధ్య మధ్య
పార్టీలు పేరంటాలు
ప్రెజంటేషన్ల సందడి,
వచ్చే పోయే చుట్టాల
పక్కాల విందు వినోదాల
మోమాటపు
మర్యాదల వత్తిడి
వల్లమాలిన భేషజాల
మోజులో
ఇన్‌స్టాల్‌మెంటు స్కీముల
హోరులో
ఇక్కట్ల పాలే ఇంగితపు ఇబ్బంది
సంపన్నుల సాటికాలేక
నిరుపేదల సరసన జేరలేక
సతమతమై
ఉండీలేని ఈతిబాధల
అప్పుల తిప్పలతో
అడుగడుగునా
అలమటించు
మధ్యతరగతి మనిషి

—భమిడిపాటి కామేశ్వరి

# గ్రహణ

– యేలూరిపాటి అంజనేయశర్మ

గ్రహణం అంటే పట్టుకోవడం అని అర్థం. 'పాణిగ్రహణం' మాట విన్నాంకదా. చేయిచ్చే సంస్కృతి కాదు మనది. చేపట్టే సంస్కృతి. ఒకచో చేయూతనిచ్చే సంస్కృతి. సూర్యుణ్ణో, చంద్రుణ్ణో - రాహువో, కేతువో పట్టుకోవడం గ్రహణం. పూర్తిగానో, పాక్షికంగానో మింగటం గ్రహణం పట్టటం. కక్కటం గ్రహణం విడుపు.

అమృతాన్ని కష్టపడి సాధించిన దేవదానవులు త్రాగటానికి సిద్ధమై బారులు తీరారు. హొయలొలికిస్తూ మోహిని వడ్డిస్తోంది. దేవతలలైను పూర్తవుతూండగా భాండం ఖాళీ కావస్తోంది. "వడ్డించేవాడు మనవాడైతే పంక్తి చివరున్నా పదార్థం దక్కుతుంది. మనది కాదీ మోహిని" అని కనిపెట్టాడు రాహువనే రాక్షసుడు. దేవతా వేషం కట్టాడు. ఆ లైను చివర చేరిపోయాడు. అలవోకగా వడ్డించేసాడు మోహినీ విష్ణువు. వాడు తాగేసాడు. సగం దిగింది. సూర్యచంద్రులు చెప్పగా గుర్తించాడు విష్ణువు. చక్రాయుధంతో వాడి తల తీసేశాడు. సగం అమృతం కంఠం (తలభాగం) లో, సగం అమృతం కడుపులో ఉండటంతో రెండు భాగాలు సజీవమయ్యాయి. వాటి మిగిలిన శరీరభాగాలు సర్పరూపంలో మొలుచుకొచ్చాయి. (తెగిపోయిన వేళ్ళు, ముఖ అవయవాలు మళ్ళీ మొలుచుకొచ్చేలా వైద్య ప్రక్రియ ఇటీవల వెల్లడయ్యింది కూడ).

మొండెం రాక్షస శరీరం, తల పాముతల ఉన్నవాడు కేతువయ్యాడు. తల రాక్షస శరీరం, మొండెం పాముగ వున్నవాడు రాహువయ్యాడు. సూర్యచంద్రుల వల్ల తన పాచిక పారలేదన్న కోపంతో రాహు కేతువులు అప్పుడప్పుడు సూర్యచంద్రుల్ని మింగేస్తున్నారు. ఇదీ పురాణ గాథ.

ఏమిటిది? పుక్కిటిపురాణమేనా? భూమిచంద్రుల భ్రమణాలనుబట్టి "నీడలు" ఏర్పడి గ్రహణాలేర్పడుతున్నాయని ఎలిమెంటరీ స్కూల్లోనే చదువుకున్నాం. నిజమే. ఛాయ (నీడ) ల వల్లే గ్రహణాలు. రాహుకేతువలకు ఛాయాగ్రహాలని పేర్లు. అవి నీడలు కనుకనే వాటి పేర్లతో వారాలు కూడ లేవు. (ఆది- Sun , సోమ- Moon - Monday ---అంటాం. ) ఆ సంగతి మనవాళ్ళకూ తెలుసు. అంతే కాదు. భూమి గుండ్రంగా ఉందని కోపర్నికస్ చెప్పకముందే దీన్ని "భూగోళ" మన్నారు. సూర్యగోళం, చంద్రగోళం అంటూ వాడారు. వాటి గమన వేగాలు, కక్ష్యలు, సంక్రమణాలు, అతిక్రమణలు కనిపెట్టారు కనుకనే "గ్రహణం-సమయాల్ని" పంచాంగాల్లో పొందుపరచారు. వారు చెప్పినట్లే ఆ సమయాలకు గ్రహణాలొస్తున్నాయి. కాళిదాసు, వరాహమిహిర, భాస్కరాదులు టెలిస్కోపులు లేకుండానే తారల స్థితిగతుల్ని లెక్కలేశారు.

ఇటీవలి సంపూర్ణ సూర్యగ్రహణ సమయాల్లో, అంతరిక్షంలో అంతరిక్షధూళివల్ల ఏర్పడ్డ నీడలు - పొడవుగా మెలికలుగా, కెరటాల్లా, పాముల్లా ఉన్నాయని శాస్త్రజ్ఞులన్నారు. సూర్యుడు పగటికి, చంద్రుడు రాత్రికి వెలుగునిచ్చే కర్మ సాక్షులు. రాహు కర్మకు వీళ్ళే సాక్షులయ్యారు. రాహువు నీడై అడ్డమొచ్చినా అంతిమ విజయం వెలుగుదే. గ్రహణం విడిచిన సూర్యచంద్రులు మరింత ప్రభావశాలురై ఉంటారు. బహుశా విజయానందమేమో!

సహజంగా రావలిసిన కాంతికిరణాలు నీడచే అడ్డగింపబడటంవల్ల కొన్ని దుష్ప్రభావాలు భూమిపై ఏర్పడవచ్చు. ముఖ్యంగా అప్పుడే ఊపిరిపోసుకొంటున్న లేత పిండాలపై మరింత ఉండవచ్చు. సున్నితమైన ఆ శరీరాలు -అవయవాలు తట్టుకోలేక పోవచ్చు- నిలవలేకపోవచ్చు. అందుకని గర్భిణీలు కదలొద్దని పెద్దలు చెప్పిఉండవచ్చు. కదులుతున్న తల్లి గర్భంలోని శిశువుకు-ముఖ్యంగా లేత నెలల్లో ఈ సమయం సురక్షితం కాకపోవచ్చు. స్రావమో, పాతమో, అవకరమో కావచ్చు. (ఈ గ్రహణ సమయాల్లో గర్భస్రావాల సంఖ్యను సేకరించి రికార్డు చేసే వెబ్ సైట్ లేవైనా ఉంటే బాగుణ్ణు, కొన్ని నిజాలు తెలిసేవి).

పుట్టబోయే బిడ్డకు గ్రహణం మొర్రి ఏర్పడుతుందని ఏ బామ్మో బెదరిస్తే, కడుపుతోఉన్నవారు కడుపు తీపితో కదలక-మెదలక పడిఉండేవారు. పండంటి బిడ్డను కని చేతిలో పెట్టేవారు.

గ్రహణ సమయాల్లో దానాలు-ధర్మాలు ఏమంటే-- ఏసమయంలో గ్రహణం పడుతుందో, ఆ సమయానికి ఉన్న నక్షత్రానికి-రాశికి చెందిన వ్యక్తులు ముఖ్యంగా ఆ యా సూక్ష్మకిరణ ప్రభావితులయ్యే అవకాశమెక్కువ. వారి శరీరం-మనస్సు సున్నితమైన స్పందనలకు లోనవుతాయి. దృఢత్వం కోసం, శుచిత్వంతో కూడిన స్నాన-జప-తత్తద్ధాన్యాది దానములు మొదలగునవి.

గుళ్ళెందుకు మూసేస్తారని ఓ సోదరి ప్రశ్న. యంత్ర ప్రతిష్టితములైన, మంత్ర పూతములైన దేవస్థానములు కూడ ఆ యా గ్రహాల ఆకర్షణ వికర్షణలకు, కిరణ ప్రభావాలకు లోనై కొంత మాలిన్యం చేరినవౌతాయి. అందుకే మర్నాడు మళ్ళీ అభిషేకాదులతో మరింత పునీతం చేయటం. గ్రహణం ప్రారంభమౌతుండగా పట్టుస్నానం, మధ్యసమయంలో మరోస్నానం, పూర్తిగా విడిచాక విడుపు స్నానం, మర్నాడు కనుమనాడు గ్రహణశూల స్నానం-ఇవి చేయవలసిన స్నానాలు.

గ్రహణసమయంలో ఉపదేశిత మంత్రాలేమైనా ఉంటే వాటిని పునశ్చరణ చేసికోవటం, లేదా దైవధ్యానస్మరణాదులతో (పూజలతో కాదు) మన శారీరక-మానసిక శక్తుల్ని మరింత ధ్రుడం చేసికోవటం మంచిది.

***** ***** ***** ***** ***** ***** ***** *****

Dentistry For All Ages

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

# DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

| | |
|---|---|
| **Digital Radiography:** | Fast & Safe X-rays With Less Radiation |
| **Preventative Care:** | *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment* |
| **Oral Surgery:** | Surgical & Non-Surgical Extractions |
| **Endodontic Therapy:** | *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy* |
| **Periodontal Therapy:** | Soft Tissue Management with Prodentec Ultrasound Scalers |
| **Prosthetic Dentistry:** | Metal Free Partials, Complete Dentures & Night Guards |
| **Cosmetic Dentistry:** | *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges* |

- **Affordable Quality Dental Care For Entire Family**
- **Special Courtesy For Patients Without Insurance**
- **Gentle Care for Sensitive Patients**
- **Personalized Care for All Ages**
- **Most Insurance Plans Accepted**
- **Senior Citizens Discount**

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

# 609-275-9688

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

# ప్ర ణ తి

జి.వి.ఆర్.కె. శర్మ
బోస్టన్, మాసచుసెట్స్

అపార బౌద్ధవాఙ్మయంలో థేర, థేరి గాథలకు ప్రత్యేక స్థానముంది. 'థేర' అనే మాట 'స్థవిర' (అంటే 'పెద్ద' లేదా 'వృద్ధ') అనే సంస్కృత పదానికి 'పాలి' రూపం. 'గాథ' అంటే పాట, పద్యం. గౌతమబుద్ధుని బోధ లేదా సహచర్య వలన అర్హతులై నిర్వాణపదము నందిన భిక్షు ( పురుష: థేర, స్త్రీ: థేరి) జనులు వారి అనుభవాలూ, అంతర్గత భావాలూ వెల్లడిస్తూ పాడుకున్న పాటలు థేర, థేరి గాథలు. ఆనాటి అపురూపమైన స్త్రీజనాలాపనలు థేరి గాథలు.

బుద్ధుని కాలము నాటి ఈ గాథలు నాలుగైదు శతాబ్దాల పాటు మౌఖికంగా తరతరాలకు అందింపబడి క్రీస్తునకు పూర్వమే గ్రంథస్థం చేయబడినవి. ప్రపంచ భాషా సాహిత్యాలలో ఇంత పురాతనమైన స్త్రీగాథలు లేవేమో! పాలి భాషావేత్తలు వస్తుపరంగా గాని, సాహితీపరంగా గాని ఇవి ముందటి ఋగ్వేదసంహిత లోని స్తుతులకు గాని, తర్వాతి సంస్కృత కృతుల శ్లోకాలకు గాని తీసిపోవంటారు.

మాయాదేవి బాలెంతగానే మరణించిన తర్వాత ఆమె చెల్లెలు ( శుద్ధోదనుని రెండవ భార్య) మహాప్రజాపతి గౌతమి సిద్ధార్థుని పెంచింది. జ్ఞానోదయంతో ధర్మచక్రప్రవర్తనము చేసిన బుద్ధుని సేవించి, సంఘంలో చేరి భాగ్యశాలి యైన ఈమె మొట్ట మొదటి భిక్షుణి! నూట యిరవై యేండ్లు జీవించినదని ప్రతీతి. నిర్యాణానంతరం సాక్షాత్తు తథాగతుని చేతనే అంత్యక్రియలు జరిపించుకొన్న ధన్యజీవి!

'ప్రణతి' అన్న ఈ గాథ థేరిసంఘంలో విరిసిన అలరులలో ఒకటి; మహాసాధ్వి మహాప్రజాపతి గౌతమి అర్హతురాలైనప్పుడు పాడుకున్న పాట!

శాక్యమునులు భగవంతులు (1)
'సమ్మా' సంబుద్ధుల (1) కివె
సప్రేమాదర ప్రణతులు:
మీ సహచర్యను పొందితి
నీతి, నియతి, ధర్మరీతి
నిర్వాణాంచిత సద్గతి

కాంక్షల పెను కడలి నడుమ
ఒడ్డు కనక తెడ్డు లేక
కడ లెఱుగని ఇడుమల బడి
తివిరి తిరిగి బడలిన నను
సేద దీర్చి దరికి జేర్చి
దారి జూపె దయామూర్తి!

చతుస్సత్య శీలనచే
అష్ట సూత్ర పాలనచే
రోగార్తుల శోకాత్ముల
వెతల గాథ లంతమాయె
వెడలిరి స్థవిరులు వారే
సుగతుని (1) కిడ స్వాగతమ్ము!

జన్మల చంక్రమణమ్మున
కూతురునై, కోడలినై
సతినై, సుతునై, చెలినై
మాతను మాతామహినై
భవబంధోత్సర్గపథము
తెలియలేక-తల్లడిలితి!

మాయాదేవీ మహిత త
పః ఫల వరజన్ముడు సి
ద్ధార్థుడు; సంబుద్ధు కతన
విరిసె భిక్షు సంఘ సుమము
వరలె శ్రమణ ధర్మ సురభి
అహో తథాగతుల కరుణ!

మాయాదేవీ సుతునికి
మనసారా ప్రణమిల్లితి:
అడుగంటెను అహమహమిక
కడముట్టెను పెను కోరిక
కాల మన్నదే లేదిక
ఇదె నా కడపటి పుట్టుక!

---

(సూచన: (1): శాక్యముని, భగవంతుడు, సుగతుడు - ఇవన్నీ బుద్ధుని పేర్లు; 'సమ్మా' అంటే పాలిభాషలో 'సమ్యక్')

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation**

**Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance**

**High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

# షవర్

- కొమరవోలు సరోజ, Toronto

పంకజాక్షిగారి ఇంట్లో వేదవతికి బ్రైడల్ షవర్ జరుగుతోంది. ఏర్పాట్లన్నీ అదిరిపోయేలా చేసింది పంకజం. తన బేస్ మెంట్లో వున్న విశాలమైన పేద్ద హాల్లో నాలుగు మూలల్లోనూ పెద్దపెద్ద సిల్కు గులాబీపూల చెట్లు పెట్టింది. చెట్టుకీ, చెట్టుకీ కలిపి స్ట్రీమర్స్ కట్టింది. "బ్రైడల్ షవర్ టు వేదవతి" అని సైన్ పెట్టి, ఆ అక్షరాలమీద అందంగా, పొందికగా పీచ్ కలర్ గులాబీ మొగ్గలు అతికించింది.

మెయిన్ ఫ్లోర్ నుండి బేస్ మెంట్ కి వెళ్ళే గుమ్మం దగ్గర రంగురంగుల బెలూన్లతో ఆర్చిలాగా చేసింది. ఆ ఆర్చికి పై ఎత్తున నలదమయంతులూ, హంస సందేశం -- కాగితం బొమ్మలు లైబ్రరీనుండి తెచ్చి....ఫొటోకాపీ చేసి అతికించింది. షవర్ కి పంకజాక్షి ఇన్ వైట్ చేసిన ఆడవాళ్ళు సుమారు నలభైమంది ఒక్కొక్కరే కార్లలోనుండి దిగారు. కార్లు లేనివాళ్ళు, డ్రైవింగ్ చేయలేనివాళ్ళు బస్సులోనూ, టాక్సీల్లోనూ పంకజ ఇంటిముందు దిగారు.

ఆడవాళ్ళ పార్టీ కాబట్టి పంకజం భర్త దండాయుధపాణి భార్యకు తనకు చేతనైనంత సహాయం చేసి, ఇంకా ఏదైనా కావాలంటే తన 'సెల్' కు ఫోన్ చెయ్యమని చెప్పి .. దగ్గర్లోనే వున్న వుడ్ సైడ్ మాల్ లో వున్న "పబ్లిక్ లైబ్రరీ' కి వెళ్ళాడు.

పంకజాక్షి, వేదవతీ అచిరకాలంలోనే అతి దగ్గరైన చిరకాల స్నేహితులు. వారిద్దరి ఆలోచనా విధానం వేరు. రూపురేఖల్లో అసలు ఏమాత్రం పొంతన వుండదు. ఒక విధంగా చెప్పాలంటే ఉత్తర దక్షిణ ధ్రువాలు.

అయితేనేం, 'ఆపోసిట్ పోల్స్ ఆర్ మోర్ ఎట్రాక్టెడ్' అన్నట్లు వాళ్ళిద్దరికీ ఒకళ్ళంటే ఒకళ్ళకి అమితమైన ప్రేమా, గౌరవం, చక్కటి అవగాహన. వాళ్ళిద్దరూ ఒకరి సమస్యను రెండవవారు అర్థం చేసుకుని అనుకూలమైన సలహాలను తీసుకుంటూ వుంటారు.

పంకజాక్షి మెడికల్ లేబ్ అసిస్టెంట్. వేదవతి ఒక ట్రాన్స్లేషన్ కంపెనీలో హిందీ, తెలుగూ, తమిళ భాషలను ఇంగ్లీషులోకి అనువదించే ఇంటర్ప్రెటర్. ఇద్దరికీ కామన్ గా వున్నవి వారి వయస్సు, భాషా, పిల్లలు లేకపోవడం. పంకజాక్షి భర్త దండాయుధపాణి చిరుద్యోగి కాదు కానీ ప్రస్తుతం నిరుద్యోగి. అతను పనిచేసే ఒక ఫైనాన్స్ కంపెనీలో కొన్ని రాజకీయాలవల్ల అతనికి మూడు సంవత్సరాలకి జీతం ఇచ్చేసి 'బై బై' చెప్పి పంపించేసారు. జీతం వస్తున్నది, డబ్బుకు ఇబ్బంది లేదు కాబట్టి రిలాక్సవుతున్నాడు. పాణి వయస్సు కాస్త అటూ ఇటూగా యాభై. పంకజాక్షికి నలభై అయిదు. ఏదేనా బిజినెస్ ప్రారంభించాలని ఆలోచిస్తున్నారు కానీ పాణి 'గ్యాస్ స్టేషన్' అంటే పంకజం 'టెంపుల్' అంటుంది. అందుకే వాళ్ళ ఆలోచన కార్యరూపం దాల్చలేదు.

"వేదవతి వచ్చే టైమైంది. అందరూ గప్ చిప్. లైట్లాపేసెయ్యండి" చెప్పింది పంకజం.

"డన్" చెప్పారెవరో.

టాక్సీ వచ్చి పంకజాక్షి ఇంటిముందాగింది. డ్రైవర్ కేబ్ దిగి తలుపు తెరిచిపట్టుకున్నాడు. వేదవతి తను తెచ్చిన సమోసాల పెట్టె బరువుగా వుండటంవల్ల డ్రైవర్ సహాయంతో తీసుకొచ్చి .. అతనికి థ్యాంక్స్ చెప్పి, డోర్ బెల్ నొక్కింది. "నాలుగు నిమిషాలైనా ఏమిటింకా తలుపు తెరవలేదు! పాణి బర్త్డే అని చెప్పి, తనని రమ్మని ఎక్కడకి పోయారబ్బా! ఏదైనా హోటల్కి చెక్కేసారేమో! పార్టీ హడావిడి వినబడటంలేదు! కిటికీ లో నుండి చూస్తే అంతా చీకటి! పొరపాటైంది. టాక్సీ అతన్ని ఒక్క అయిదు నిముషాలు వుండమని చెప్పాల్సింది!" అనుకుంటూ మరొకసారి బెల్ నొక్కింది. ఈసారి తలుపు భళ్ళున తెరుచుకుంది. సమోసాల డబ్బాకోసం క్రిందకు వంగిన వేదవతిని అమాంతం నలుగురైదుగురు ఆడవాళ్ళు -- పైకెత్తి -- ఒకసారి గుండ్రంగా తిప్పి -- ఆమె కాళ్ళొక ఇద్దరూ చేతులొక ఇద్దరూ పట్టుకొని చప్పట్లు కొడుతూ 'సర్ ప్రైజ్' అని గట్టిగా అరుస్తూ -- బేస్ మెంట్లోకి తీసుకెళ్ళి ఆమెకోసం ప్రత్యేకంగా అలంకరించిన కుర్చీలో కూర్చోబెట్టారు. అప్పుడు వెలిగాయి వందకేండిల్స్ బల్బులమర్చిన లైట్లన్నీ కళ్ళు జిగేల్ మనేటట్లు.

"నిజంగానే గ్రేట్ సర్ ప్రైజ్ ఫర్ మి. థ్యాంక్యూ మై ఫ్రెండ్స్..." సంతోషంగా నవ్వుతూనే చెప్పింది వేదవతి.

"స్నాక్స్, సాఫ్ట్ డ్రింక్స్, చీజ్ అండ్ క్రేకర్స్ తీసుకోండి" చెప్పింది పంకజాక్షి. మొదట అందరూ సమోసాలూ, చిప్స్ తిన్నారు. కొందరు టీ ఇంకా కొందరు జ్యూస్ త్రాగుతూ కబుర్లలో పడిపోయారు. పేపర్ ప్లేట్ మీద ఎర్రటి సిల్క్ రిబ్బన్ 'బౌ' అతికించి వేదవతి తలమీద పెట్టింది టోపీలాగ, ఒక ఫ్రెండు. అందమైన ఇటాలియన్ కేక్ మీద రాధాకృష్ణుల పెయింటింగ్ ఫొటో ఐసింగ్తో వేసిన కేక్ కోయించారు అందరూ కలిసి. వాళ్ళు తెచ్చిన బ్రైడల్ షవర్ గిఫ్ట్లన్నీ 'సర్ ప్రైజ్' అని ప్రింట్ చేసిన రాపింగ్ పేపరుతో రాప్ చేసి ... లేత పసుపు రంగు రిబ్బను కట్టినవి, గోధుమరంగు, కనకాంబరం, తెల్ల రిబ్బన్లతో చక్కగా నీట్ గా

కట్టినవి ఇచ్చారు ఒక్కొక్కళ్ళే. అందరూ బాగా ప్లాన్ చేసి క్రొత్త సంసారానికి ఉపయోగించే వస్తువులే తెచ్చారు. కొంతమంది డిష్ టవల్స్, ఒకరేమో ఎగ్ బీటర్, ఇంకోళ్ళేమో ఫ్రైయింగ్ పాన్, రైస్ కుక్కర్, కాఫీమేకర్, టీ కెటిల్, బెడ్ స్ప్రెడ్స్, కంఫర్టర్స్, మేకప్ కిట్, నైట్ డ్రెస్, ఇండియన్ స్వీట్స్, చాక్లెట్స్, పెర్ఫ్యూమ్సు లాంటివి ఇచ్చారు. గెస్టులందరూ ఆ హాల్లో మధ్యగా అమర్చిన రెండు టేబిల్స్ మీద వున్న డిసర్టు తెచ్చుకోడానికెళ్ళారు.

పేస్ట్రీస్, ఫ్రూట్స్, మేంగో మూస్ కేక్ నోరూరిస్తుంటే ... వద్దనుకున్నా కూడా ... డైటింగ్ లో వున్న వాళ్ళకూడా మనసు వాళ్ళ వశం తప్పి ... మళ్ళీ మళ్ళీ సర్వ్ చేసుకున్నారు. అవి తింటూనే మధ్యమధ్యలో స్వచ్ఛమైన క్రిస్టల్ గ్లాసులో కంటికింపుగా వున్న షాంపేనుని సిప్ చేస్తున్నారు. ఆ షాంపేన్ గ్లాసుకి ఎడమవైపు అమర్చిన ఎర్రటి స్ట్రాబెర్రీ ... ఆకుపచ్చని ఆకుతో చూడముచ్చటగా వుండటంవల్ల ఆ గాసుని అట్లాగే పట్టుకుని చూస్తున్నారు ఇలాంటి పార్టీలింకా బాగా అలవాటు కాని వాళ్ళు కొందరు.

"ఎవరైనా సరే బ్రైడ్ కి సలహాలివ్వవచ్చు. ఫ్లోర్ ఈజ్ ఓపెన్" ఎనౌన్స్ చేసింది పంకజాక్షి.

"మొదట మీరే చెప్పండి" చెప్పిందొకావిడ.

"ఆనందంతో తలమునకలౌతున్నాను, మాట కూడా స్పష్టంగా పలకలేకపోతున్నాను....మీరు కానివ్వండి" అది పంకజాక్షి సమాధానం.

* * * * *

"మొట్టమొదటిసారి పెళ్ళి చేసునేటప్పుడు విషయ పరిజ్ఞానం అంతగా వుండదు. కానీ రెండవసారి చక్కగా ప్లాన్ చేసుకోవచ్చు. ఒక్కొక్కసారి పెద్దవాళ్ళ ఇన్వాల్ మెంట్‌తో ఇబ్బందులొస్తుంటాయి. రెండోసారి ఆ బాధ ఏమాత్రం వుండదు. యూకెన్ ప్లాన్ యాజ్ యూ లైక్ సింపుల్ గా ... క్వైట్ వెడ్డింగ్ కావాలంటే అలాగే చేసుకోవచ్చు. అందర్నీ పిలిచి చేసుకోవాలని ఏమీవుండదు. ఒకవిధంగా చెప్పాలంటే ఎటువంటి ప్రెషరూ వుండదు." ఒక నల్లావిడ చెప్పింది.

"వేదవతికి ఈ వయస్సులో ఇంక పిల్లలు పుట్టే అవకాశం చాలా చాలా తక్కువ. కాబట్టి అతని పిల్లవాణ్ణే తను కన్నవాడిగా చూసుకుంటూ ఎంజాయ్ చెయ్యటం మంచిపని." ఒక తెల్ల పిల్ల చెప్పింది.

"మనవాళ్ళలో వెయ్యిలో ఒక్కరు మాత్రమే నల్లవాళ్ళను చేసుకుంటారు. మరి మన వేదవతి ఆ ఒక్క కేటగిరి కాబటి ... ఎటువంటి పొరపొచ్చాలు లేకుండా ఆహార వ్యవహారాల్లోకూడా ఏమీ కష్టపడకుండా ... అనుకూలంగా, హాయిగా వుండాలని కోరుకుంటున్నాను." గాయత్రి అనే తెలుగమ్మాయి సలహా.

ఎవరికి తోచిన రకంగా వాళ్ళవాళ్ళ అనుభవాలనుబట్టి వాళ్ళ ఆలోచనావిధానాన్ననుసరించీ సలహాలిచ్చారు. చివరికి మాట్లాడింది వేదవతి.

"నలుపు తెలుపులు మనం ఏర్పరుచుకున్నవేగా! ఆకలి, దుఃఖం, సంతోషం, బాధా, ఆహ్లాదం, సహాయం, సహకారం ఫీలింగ్సన్నీ ఒకటే కదా! అందరిలో ప్రవహించేది రక్తమే. గ్రూప్స్ వేరు కావచ్చు. నేను వేదవతిని. ఈ పూట లేత నీలం ఎంబ్రాయిడరీ చీర కటుకున్నాను. రేపు నల్ల పాంటూ, ఎల్లుండి ఎర్ర డ్రెస్సు వేసుకుంటాను. అంతమాత్రాన నేను వేదవతిని కాకుండాపోను కదా! అలాగే ... భాష వేరు కావచ్చు ... రంగు వేరు కావచ్చు కానీ అందరం ఒకటే ... అందరూ తల్లి గర్భం నుంచి వచ్చినవారే! నా మొదటి భర్త మనవాడే తెలుగువాడే అన్నీ లక్షణాలు కలవాడే అయితే ప్రతి నిత్యం అతను నన్ను పెట్టిన మానసిక 'క్షోభ' మామూలుది కాదు. నేను అతనితో కలిసివున్న ఆరున్నరేళ్ళు ... ఆరున్నర యుగాలుగ గడిపి ఎట్లాగో బయట పడ్డాను. నిజం చెప్పాలంటే ఒక్క మాటలో ... ఆ వైవాహిక జీవితంలో ఏడవని రోజు లేనేలేదు. ఇంకొక్క విషయం మటుకు ఖచ్చితంగా చెప్పగలను! ఆ శోకం నుంచి నేను బయట పడడానికి ఎన్నో సంవత్సరాలు పట్టింది. ఇప్పుడవన్నీ ఏకరువు పెట్టాలనిలేదు.

గత రెండేళ్ళుగా 'రాంబో' తో నాకు స్నేహం. రెండు నెలల క్రిందట అతను మా ఆఫీసుకొచ్చి ... మోకాళ్ళమీద కూర్చొని ... డైమండ్ వుంగరం ఇచ్చి, రిక్వెస్టు చేశాడు. నాక్కూడా అంతకు ముందు కొన్ని రోజులుగా ఆ రకమైన ఆలోచనలే వస్తున్నాయి. సరే, కాగల కార్యం గంధర్వులు తీర్చినట్లయిందని నేను సంతోషించాను. ఆలోచిస్తే అతనిలో నాకు నచ్చని లక్షణాలేవీ కనపడలేదు. పైపెచ్చు నా పట్ల అతనికి ప్రేమ వున్నది. రాంబో కొడుకు ఆరేళ్ళ 'జేమ్స్' ... తల్లిని పోగొట్టుకున్నాడు. వాడికి కన్న తల్లిని కాలేకపోయినా ... చనిపోయిన వాడి తల్లి స్థానంలోకెళ్ళి ... వాడికి తల్లి ప్రేమ అందించడానికి నా శాయశక్తులా కృషి చేస్తాననీ, చేయాలనీ బాగా ఆలోచించి గట్టి నిర్ణయం తీసుకున్నాను ..." ఇంక మాట్లాడలేకపోయింది వేదవతి. అలాగే కళ్ళతోనూ, ఆలింగనంతోనూ అందరికీ థాంక్స్ చెప్పింది.

పంకజాక్షీ వేదవతులు ఒకరి కౌగిలిలో ఒకరు-చాలాసేపుండిపోయారు. వాతావరణాన్ని తేలికపరుస్తూ "రాంబొ వచ్చే టైమైంది ... కాస్త ఎనర్జీ దాచుకో" నవ్వింది పంకజాక్షి.

"వావ్, అతనికి తెలుసా? నేను రమ్మంటే పనుందని చెప్పి ... ఎయిర్‌పోర్ట్ కెళ్ళిపోయాడు." వేదవతి ఆశ్చర్యపోయింది.

"నైస్ గై ... సర్ ప్రైజ్ ను అద్భుతంగా మెయిన్‌టైన్ చేశాడు." మెచ్చుకుంది పంకజం.

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**



826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:

▪ Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center
▪ JFK Medical Center ▪ Somerset Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(732) 205-0020

* * * * *

సాయంత్రం ఆరుగంటలు కావస్తోంది. రాంబో ఆరేళ్ళ తన కొడుకు జేమ్స్‌ని చెయ్యి పట్టుకుని మెల్లగా నడుస్తూ లోపలికి వచ్చాడు. ఆ వెనుకనే దండాయుధపాణి. జేమ్స్ వేదవతిని చూస్తూనే ... తండ్రి చెయ్యి వదిలేసి ... "హాయ్ వేదా మామ్" అంటూ మరీ పసివాడిలా ఆమె చంకెక్కాడు. ఆజానుబాహుడైన బలశాలి రాంబో తన ముద్దుల కొడుకుతోపాటు కాబోయే తన జీవిత భాగస్వామిని కూడా కలిపి అవలీలగా ఎత్తుకుని కారు దగ్గరకి తీసుకెళ్ళాడు. పంకజాక్షి, దండాయుధపాణి కారు దాకా వచ్చి వీడ్కోలు చెప్పారు. రాంబో వాళ్ళిద్దరికీ థాంక్స్ చెప్పి "మా పెళ్ళికి మీరే పెద్దలు ... నా తరఫునుంచి కూడా ఇన్విటేషన్ వస్తుంది మీకు ... అన్నట్లు మీతో ఒక ముఖ్యమైన సంగతి చెప్పాలి. వేదక్కూడా ఇంక తెలియదు. తను నా జీవితంలోకి క్రొత్తగా ఎలా ప్రవేసిస్తోందో, అలాగే క్రొత్త ఇంట్లోకి కూడా ప్రవేశించాలని ... తన 'టేస్టు'కు తగినట్లుగా వున్న ఇల్లు తన పేరుతో కొన్నాను. తొందర్లో ఆ ఇంటికి సూటబుల్ ఫర్నిచరు కూడా కొంటాము. మీరు హౌస్ వార్మింగ్ పార్టీకి కూడా తప్పక రావాలి. వచ్చే వారమే మేము క్రొత్త ఇంట్లోకి 'మూవ్" అవుతాము. ఇప్పుడు వేదను తన అపార్ట్‌మెంట్ దగ్గర డ్రాప్ చెయ్యటం లేదు. నా అపార్ట్‌మెంట్ కే తీసుకువెళ్తున్నాను." కారు స్టార్ట్ చేశాడు రాంబో.

"మీ ఫ్రెండు బాగానే సెలెక్టు చేసుకుందే!" ఇంట్లోకి నడుస్తూ భార్యతో అన్నాడు పాణీ.

"ఆ ... ఔను ... మంచి పని చేసింది వేదవతి. నల్లవాడైనా చాలా సాఫ్ట్‌గా అనిపిస్తున్నాడు. ఎయిర్‌పోర్ట్ లో ఏదో చిన్న ఉద్యోగం. అయినా వేద ఆశయాలకూ అభిలాషలకూ శక్తివంచనలేకుండా శ్రమ పడటానికి సిద్ధంగా వున్నాడు. తను మాటవరసకు ఏదైనా కావాలంటే చాలు ... ఉన్నంతలో ఆమె కోర్కెలు తీర్చడానికి మహా తాపత్రయపడతాడని ఒకసారి అన్నది వేదవతి. వేదవతికంటే కనీసం ఐదారేళ్ళు చిన్నవాడు." నవ్వింది పంకజాక్షి.

"ఈ రోజుల్ని బట్టి ఆలోచిస్తుంటే, ఇవ్వన్నీ చాలా చిన్న విషయాలనిపిస్తయి నాకు. పూర్వం మా అమ్మా వాళ్ళు వరహీనమనీ అదనీ అంటూ మా అక్కయ్యకు అన్యాయం చేశారు" తన చిన్నతనంలోనే ఆత్మహత్య చేసుకున్న అక్క గురించి గుర్తు తెచ్చుకుని కన్నీళ్ళు పెట్టుకున్నాడు పాణి.

"షిర్డీ సాయి బాబా గుడికి వెళ్దామా?" మాట మార్చేసింది పంకజాక్షి.

# కల్చరు

శ్యామలాదేవి దశిక, North Brunswick, NJ

వెనకటి రోజుల్లో వచ్చిన తెలుగువాళ్ళు అమెరికా వచ్చి ఏమాత్రం సంపాదించారూ అంటే మగాళ్ళవంక చూడాలి. కానీ ఆ రోజుల్లో వచ్చిన మనవాళ్ళదగ్గర తెలుగుతనం ఎంతవుందీ అని తెలుసుకోవాలంటే మాత్రం ఖచ్చితంగా నాలాంటి ఇళ్ళాళ్ళదగ్గరకు రావాల్సిందే!

ఎందుకంటారా?

అప్పట్లో వచ్చిన మగాళ్ళలో మూడొంతులు పైగా "పండక్కు చక్కగా తలంటోసుకోడం, పెళ్ళిలో సరదాగా పేర్లు చెప్పడం, లక్షణంగా తెలుగులో ఉత్తరం రాయడం" అంటే నామోషీ పడే రకం. పాంటు, చొక్కాలు వేసుకొని ఇంగ్లీషు చదువులు చదివిన మీకు ఇంగ్లీషు వాళ్ళ కల్చరంటే మహా మోజు. అందుకే అమెరికా మీకు ఐడియల్ ప్లేస్ అని అంగలేసుకుంటూ వచ్చారు!!

ఇక్కడకు వచ్చాక కాస్త కాలూ-చెయ్యి కూడదీసికోగానే అక్కడికి ఇంటినీ, ఇల్లాలినీ వుద్ధరించడం పూర్తి అయిందనుకున్నారు! ఇక ఏం చెయ్యాలో తోచక ఇన్ని తెలివితేటలు పెట్టుకొని ఇంతదూరం వచ్చి ఏదో ఒకటి చెయ్యకపోతే ఎలా అని ఊరిని ఉద్ధరించడానికి బయలుదేరారు మీ మగాళ్ళందరు. ఇండియాలో వున్నప్పుడు అక్కరలేని కల్చరు ఇక్కడికొచ్చాక కావల్సొచ్చింది మీకు. మన తెలుగు కల్చరంతా కాలవలపాలైపోంతోంది, కాపాడుకోవాలంటూ కంగారు పట్టం మొదలుపెట్టారు. మీటింగులు, సమావేశాలు యమ అర్జెంటన్నారు. ఏమైనా సరే తెలుగు సంఘాలు వుండి తీరాలని తీర్మానం చేసారు. పెద్ద ఆశయాలతో మొదలు పెడుతున్న ఇలాంటి సంఘాల్ని నడిపించాలంటే చాలా తెలివితేటలు, సమర్థత వుండాలి కనుక మగాళ్ళం మేము ప్రసిడెంట్లుగా (పవర్లో) వుండాలన్నారు. అవసరం అయినప్పుడు ఆడవాళ్ళు ఎదో కాస్త చెయ్యి వేస్తే చాలన్నారు. సరిపోతుందన్నారు.

చిన్నచిన్న పనులు చేయడానికి ఆడవాళ్ళకు అవకాశం ఇచ్చారు. సంఘాల బ్యానర్లు తయారు చెయ్యడం, ఫంక్షన్స్‌కు వంటలొండటం, ప్రోగ్రాంలో ముందు ప్రార్థన, చివర జనగణమణ పాడటం, మధ్యలో కోలాటాలు గట్రా వెయ్యడం, పిల్లకాకులకు కాస్త పాటలు పద్యాలు నేర్పించటం ఇలా చిన్నా చితక పనులు చేస్తే మిగిలింది మగాళ్ళం మేము చూసుకుంటాం అన్నారు. మీరు స్టేజిలెక్కి టైలు సవరించుకుంటూ "వుయ్ మస్టు ప్రొటెక్టు అండు ప్రిజర్వు అవర్ కల్చర్" అంటూ లెక్చర్లు దంచారు. ఇలాంటి సంఘాలు లేకపోతే తెలుగుతనానికి తెగులు పట్టే ప్రమాదముందని తడుముకోకుండా ఇంగ్లీష్‌లో నొక్కి మరీ చెప్పారు. మన సంస్కృతీ, సంప్రదాయాలను పదిలంగా మన పిల్లలకు అందించాల్సిన బాధ్యత మనకుందని చాలా సీరియస్‌గా (తల్లుల్ని) హెచ్చరించారు. అసలు నాకు తెలీక అడుగుతా రోజూ వెళ్ళే ఆఫీసుకు, వీకెండులో వెళ్ళే పార్టీకి, ఏనెలకో వచ్చే పండక్కు, సంవత్సరంలో హాజరయ్యే పెళ్ళికి ఏమీ తేడా లేకుండా పాంటూ-చొక్కాలతో ప్రత్యక్షమయ్యే మీ మగాళ్ళదగ్గర ఏమాత్రం కల్చరుందబ్బా?!

ఆ రోజుల్లో మీరు ఇక్కడికి మీ ఇంగ్లీష్ డిగ్రీలు తెచ్చుకుంటే మేము మన తెలుగుతనాన్ని మా కొంగున కట్టుకొని మరీ తెచ్చుకున్నాం. మా దగ్గరవున్న తెలుగుతనం అచ్చమైనది, స్వచ్ఛమైనది. ఈదేశంలో ఇన్నేళ్ళుగా వుంటున్నా ఇప్పటికీ వేసం కాలంలో పూచే మల్లెపూల సౌరభంలా గుబాళిస్తూ వుంటుంది. మా కట్టూ-బొట్టూ లో, మా వంటా-వార్పూలో మా మాటా-చేతలో తెనుగుతనం వుట్టిపడుతూ ఉంటుంది. మీ మగాళ్ళ దగ్గర కాగడా పెట్టి వెతికినా కనిపించని కల్చరు మాదగ్గర కావల్సినంతవుంది. ఒకవేళ మీదగ్గర కాస్తోకూస్తో వున్నా అది కల్తీ కల్చరు (మీలాగే)!!

తెల్లదేశంలో మన తెలుగు కల్చరుని నిలబెట్టామని కాలరెత్తుకు తిరిగే మగమహారాజుల్లారా ఒక్కసారి కళ్ళజోడుతీసి పరకాయించి చూడండి. మన సంస్కృతి-సంప్రదాయం, తెలుగుతనం పచ్చగా ఈదేశంలో కళకళలాడుతున్నదీ అంటే మా తెలుగు ఇళ్ళాళ్ళ చలవే! ఇక్కడికొచ్చి మీరు కష్టపడి సాధించాం అనుకుంటున్న ప్రగతి వెనుక అడుగడుగునా మా ఆడాళ్ళ అభయహస్తం వుందని మర్చిపోకండి. తెలుగు సంఘాలకు, సంస్థలకు మీరు ప్రసిడెంట్లు (అయితే) కావచ్చు కానీ తెలుగుతనానికి ప్రతినిధులు మాత్రం మేమే, మైండిట్!!

ప్రతిసారీ జరిగే తెలుగు మహాసభల్లో వేలకువేలు డాలర్లు ఖర్చుపెడుతూ ఎక్కడెక్కడివాళ్ళనో పిలిచి ఘనంగా సన్మాలూ గట్రా చేస్తుంటారు కదా? ఈ సారి ఓపని చెయ్యండి!

నాలాంటి సగటు తెలుగు ఇల్లాంళ్ళందర్ని పిలిచి ఆదరించి సన్మానం చెయ్యండి! మీకు బోలెడు ఖర్చూ కలిసొస్తొందీ, ఇన్నాళ్ళుగ చేసిన తప్పును దిద్దుకున్నట్టూ అవుతుంది.

ఏమంటారు?

******************************

# This Page is Sponsored by IMMEDIATE CARE PSYCHIATRIC CENTER

## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910
www.DrToPatient.com/DrSRao

## SERVICES

CHILD, ADOLESCENT, ADULT,
GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054


## బీట బారిన భూమి

ఏ వమ్మా ఆప్రేమలు? ఎక్కడ దాగున్నాయి
ఆ అభిమానాలు, ఆప్యాయతలు, అనురాగాలు?
నేటివి వాటి అనురూపాలేనా?
మనుషులెంత దగ్గఱ గాఉన్నా,
మనసులంత దూరానా?
మనసులు దగ్గఱ అయినా మమతలుకావలె
మనుషులు.
అప్పటి మమతల కోవెలలు
నేడు బూజు పట్టిన మందిరాలు
మమతల పొలలలో మనసులు పండించే పంటలు
ప్రేమ అనే నీరు లేక బీట భూమి పర్రలు

బాల్యం ఆనందం, యవ్వనం అపురూపం
నడి వయసు అనుభవాలు, వృధ్ధాప్యపు జాపకాలు
టి.వి. తెరమరుగున పడి కనుమరుగవుతున్నాయి
ప్రేమకోఱకు పలకరించే నా పిచ్చి మనస్సు
జగమునేలే ధనలక్ష్మి నిర్లక్ష్యపు నీడలలో
వెక్కి వెక్కి యేడ్చింది, స్రుక్కి నీరసించింది,
కన్నీటిని తుడిచే దేవతలే కరవై,
ఎంత వెదికినా కనరాని ఆదినాల కోసం
మరో ప్రేమ తరంగం కోసం, మరోజన్మను
మనిషిగా జన్మించి అనుక్షణం నిరీక్షిస్తాను.

---- వి. వసంతబాల మోహన్‌దాస్

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

## RAJEEV K. UPADYA, DMD

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***

## Srinivas S. Vasireddi M.D., FACP

**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL**
**DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

*Capsule (Camera-Pill) Endoscopy*
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
*Breath Tests for Ulcer Bacteria (H.Pylori)*
*Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy*

**CONVENIENT HOURS DAILY**
**MONDAY - FRIDAY : 9 TO 6 PM**
**WE PARTICIPATE IN ALL PLANS**
**Web: WWW.mydoctor.com/vasireddi**

**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

# ఎవరివి ఈ ప్రపంచ తెలుగు మహా సభలు?

ఎక్కడ చూచినా సభలు-మహాసభలు
రాష్ట్రంలో, రాష్ట్రాల్లో
ఇతర దేశాల్లో, ఎన్నో ఖండాల్లో
ప్రపంచ తెలుగు మహాసభలు
మద్రాసులో, హైదరాబాదులో, ఢిల్లీలో
దుబాయిలో, సింగపూర్‌లో,
కోలాలంపూర్‌లో అమెరికన్ తానాలు, ఆటాలు
పేరుకు మాత్రమే  అమరికన్‌వి
అవీ అన్నిటిలాంటి
ప్రపంచ తెలుగు మహాసభలే
    ఏదేశాల పాలు అయినా తెల్లనే
    ఆకాశం అన్ని దేశాలకు ఒక్కటే
క్రితం నెలలో మరోదేశంలో
చూచాన్ గాని తట్టలేదు నాకు
ఏ ఊళ్ళో ఎక్కడైనా
ప్రపంచ తెలుగు మహాసభలు
జరపవచ్చని-ఈజీగా.
    ప్రపంచ తెలుగు మహాసభలు
    జయప్రదం అవ్వాలంటే
    తెలుగు భోజనాలు పెట్టించడం
    పెద్ద హాల్‌లో ---- గదులు
    ముందుగానే బుక్ చెయ్యడం
    వెంటనే హైదరాబాద్‌కు - ఆలస్యం చెయ్యకుండ
    టిక్కట్లు కొనుక్కోవడం.
స్టేజిమీద ఘనమైన వాళ్ళు
కూర్చోవాలంటే
మంత్రులు, ఎంపీలు, ఎంఎల్ఏలు
ఆఫీసుల ఇళ్ళ చుట్టూ తిరగడం
రమ్మని బ్రతిమాలడం
ఇన్విటేషన్‌లు ఇవ్వడం,
పిలిచిన వారిలో ఎవరైనా వస్తానంటే
ఎవరెస్ట్ ఎక్కినంతగ గర్వ పడి పోవడం.
    తర్వాత సినిమా యాక్టర్లు
    సినిమా పాటలు పాడేవారు
    రాకపోతే
    తెలుగు మహాసభలే లేవు
    సినిమా హీరోయిన్‌లు మాట్లాడుతుంటే
    ఒక వాక్యమైనా పూర్తి చెయ్యని ఇంగ్లీషు
    భాషలో

అదే పనిగా గలగల నవ్వుతో (ఎందుకో?
మధ్యలో పాడి పాడి తెలుగు
మాటలు వాడ్తూంటే
ఎంత ముచ్చటగా ఉంటుందని!
ముఖం మీద పడుతుంటే
ఇటుకరంగు వేసి జార విడచిన జుత్తును
ఓ చేత్తో అదేపనిగ
ఎగదోస్తూ సర్దుకుంటూంటే
ఆ విన్యాసాలు చూచేందుకే
వచ్చేది వేల సంఖ్యలో జనం
సినిమా వాళ్ళు రాకపోతే
సభలకు జనం రారు అన్న భయం
అమెరికాలోని తాన ఆటాల ఆర్గనైజర్లకు
కరడు కట్టిన అభిప్రాయం.

హైదరబాదు ఓ కామధేనువు
ఏది అడిగితే అది ఇస్తుంది
ప్రపంచ తెలుగు మహా సభలు
ఏ ఖండంలో పెట్టాలనుకున్నా
ఎవరెవరని ఏ రంగాలనందైనా
రప్పించుకోవాలనుకుంటే
ఆంధ్ర నుండి
అందించగలమెగా వ్యక్తులు
హైదరాబాద్ నిండా వాళ్ళే.
సినిమా పాటలు పాడేవారు, జానపద
నృత్యాలవాళ్ళు,
కూచిపూడి భరతనాత్యం వాళ్ళు, మిమిక్రీ వాళ్ళు,
పల్లె పాటల వాళ్ళు, డప్పుల వాద్యం వాళ్ళు,
హరికథలు, బుఱ్ఱకథలు చెప్పేవాళ్ళు,
తోలుబొమ్మలు ఆడించేవారు,
కవులు, కథకులు, నాటకాలు వేసేవాళ్ళు,
పెద్దపెద్ద పీఠాధిపతులు,
చిన్ని చిన్ని స్వాముల వాళ్ళు,
అష్టావధానులు, శతావధానులు,
పెద్ద పెద్ద సంస్కృత సమాసాలతో
నాజూకు తెలుగులో
ఎంసీలు చేయడానికి ఆడవాళ్ళు, మగవాళ్ళు
ఎంతమందో
సభలు జరిగే ఊరిలో ఉన్న పిన్నలతో, పెద్దలతో

**THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA**

# VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45th AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES


నృత్యాలు చేయించాలంటే, నాటకాలు
వేయించాలంటే
పదిహేను రోజులకు ముందే
ఇంకా ముందుగా రమ్మన్నా సరే సిద్ధంగా
ఉన్నవాళ్ళు
వచ్చి ఏ విద్యలో అయినా సరే, ఏ ప్రక్రియలో
నైనాసరే
ట్రయినింగ్ ఇచ్చే నిష్ణాతులు
కోకొల్లలు హైద్రాబాదులో.

కమిటీల వాళ్ళవి, ధర్మాత్ములు దాతలవి,
వచ్చే రాజకీయ నాయకులవి, సినిమాతారలవి,
సభలు జరిగే బిల్డింగుల ఫొటోలు, ఆఊరి
వింతలు
పద్యాలు, గేయాలు, కథలు, కమామీషులు
రంగుల బొమ్మల్లో ముద్రించేందుకు
అందమైన సావనీర్ కావాలి
తెలుగు దినవారమాస పత్రికలవాళ్ళు
సప్లయిచేసే సాహిత్యంతో
నింపుకోవచ్చు సావనీరును
లోకల్ టాలెంటుకు, కొద్దిగా అవకాశ మిచ్చి
నాలాంటివాడికి ఓ శాలువా కప్పి
అందరిని సంతోష పెట్టవచ్చు.
ఏ ఊళ్ళో అయినా ఎక్కడైనాసరే
ప్రపంచ తెలుగు మహా సభల ఏర్పాట్లకు
కావలసిన సామగ్రి, సదుపాయాలు
దొరికే భాండాగారం
అమెరికా చికాగోలోని
గొప్పమర్చండైస్ మార్ట్‌లా
దొరకనిది లేదు
హైద్రాబాదు "మండీలో"
జ్ఞా పకానికి వస్తున్నది ఇప్పుడు
విశ్వనాధవారికి
మొట్టమొదటగా షష్టిపూర్తి జరిగింది
నే పుట్టిన గుడివాడలోనే
అంతకంటే ఘనమైన కారణం
ఇంకేం కావాలి
గుడివాడ ప్రపంచ తెలుగు మహాసభలు
జరిపేందుకు?
ఇక అ ప్రయత్నంలో పావులు కదపాలి
గుడివాడ వాళ్ళు-కృష్ణాజిల్లా గుడివాడవాళ్ళు.

**— పద్మశ్రీ డా. య్‌స్. వీ. రామారావు, చికాగో**

(హైద్రాబాదులో 2007 జనవరిలో ప్రచురింపబడిన కవితా సంపుటి నుండి)

This page is sponsored by

**COSMIC Stone & Tile Outlet**

Warehouse Outlet – Factory Direct to You
Open Saturday 10 AM – 2 PM
475 Jersey Ave
New Brunswick, NJ 08901
Phone: 732-828-0100
Fax: 732-828-6162
E-mail: sales@stoneandtileoutlet.com
www.stoneandtileoutlet.com
Your one-stop shop for all of your floor & wall needs at warehouse outlet prices.
Granite – Marble – Porcelain – Slate – Ceramic – Onyx – Travertine – Tumbled Stones – Jerusalem Gold
Large inventory of slabs and tiles - 50,000 sq. ft. warehouse - 2000 sq. ft. showroom – hundreds of colors and styles

## I Thought Learning Telugu is Supposed to be Fun!

I was born brought up in US and married a woman who grew up in a small town in Andhra Pradesh. There have been a few obvious differences between us related to food habits and cultural interests, but nothing that we could not reconcile. Since the goals of TFAS and Telugu Jyothi are to promote Telugu culture and literature, I thought I would share an issue which evolved between me and my wife after our son started talking. I know this is a controversial issue. My hope is to not hurt anybody's feelings, but for people to give thought to life's priorities.

In the beginning it was fun to teach our son to speak some common words in Telugu. But as he grew and started school our problems started. He slowly stopped speaking Telugu! My wife punishes our son for not speaking in Telugu at home. This punishment is akin to what a parent might do to a teenage child, who actually has control over his or her actions and understands their consequences. Frankly, watching this in my home hurts me deeply. While being bilingual in American society has many advantages, I wonder if it is worth battling over.

Today's Indian-American kids have so much with which to deal. If a child is rude and disrespectful, uses drugs, or is clinically depressed, is the fact that he or she speaks fluent Telugu so important? While the answer is obvious, I am still amazed how people love to brag about their bratty child, who, despite his or her gross disrespect for others, speaks Telugu – somehow, this kid is immune to our critique. One may argue that Telugu is a way to be in touch with one's heritage. Well, you can spend time learning the many forms of the Telugu arts, or read history books on South India to appreciate culture and roots.

It is also not so easy to speak Telugu growing up in society that speaks English for the most part; this includes the Telugu people living in India. I know that when I speak in Telugu to my relatives in India, they automatically respond in English. They most definitely do this with my son. So with all of the mixed messages, how is a child supposed to maintain a "regimen" of daily Telugu?

With all things being equal, language, no matter what, is an important way to connect to our heritage, culture, and family. But to use it as a controlling chip is wrong. In fact, I often think that the parent more than child benefits from this mastery of Telugu speaking. I have seen the gloating on parents' faces when their children are complimented on their Telugu, just as I have seen the parents' who apologize for their children who do not speak Telugu. Is Telugu speaking in the home symbolic of being a worthy parent?

You may totally disagree with me, but try helplessly watching as your child in tears because your spouse values the child less for occasionally slipping into English. ******

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

************************************************************

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

************************************************************

**Prem A. Nandiwada M.D., M.S.**
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

# నా జ్ఞాపకాలలో ఉగాది

-- వైదేహీ శశిధర్

అంగం హరే పులక భూషణ మ్మాశ్రయంతీ
భృంగాంగనేవ ముకుళాభరణం తమాలం
అంగీకృతాఖిల విభూతి రపాంగ లీలా
మాంగల్యదాస్తు మమ మంగళ దేవతాయా.

శ్రావ్యంగా మేలుకొలిపే ఎమ్మెస్ కనకధారాస్తవం తో మా ఇంట్లో ఉగాది మొదలయ్యేది. ఉగాది అనగానే సుప్రభాతం తో నిద్ర లేవటం, తలస్నానం చేయటం, పట్టుపావడాల హడావుడి, మామిడి పిందెలు, వేపపూత సేకరణ, పసుపు రాసిన గడపల మీదుగా వీచే గాలి మోసుకొచ్చే మామిడి తోరణాల పచ్చి వాసనతో పాటు మా అమ్మ చేతి పులిహోర, పూర్ణంల ఘుమ ఘుమలతో సుతారంగా కలిసిపోయిన సన్నజాజి మల్లెపూదండల అగరొత్తుల సువాసన; వెరసి చక్కని తెలుగు ఉగాది.

ఉగాది రేపనగా ఈరోజు నుంచే మా అన్నయ్య మామిడితోపుల మీద వేపచెట్ల మీద దాడి జరిపి శత్రురాజ్యాలు జయించి సంపదలు మోసుకువచ్చే వీరుడిలా బుట్టెడు మామిడి కాయలు, చాటెడు వేపపూత తెచ్చి పడేసే వాడు. రెండు చుక్కల్ని సరిగా సరళరేఖలా కలపటం చేతకాని నాకు మా చెల్లాయి తెల్లపావురాయిలా వాకిట్లో రంగవల్లులు తీర్చి దిద్ది పూరేకులు, పసుపు, కుంకుమలతో ముగ్గులను అలంకరించి ఇంటి ముంగిలిని అందమైన చిత్రప్రాంగణం లా తయారు చేయటం ఇప్పటికీ అబ్బురంగా ఉంటుంది.

ఏ పండగైనా మా చెల్లికి గోరింటాకు తో నే మొదలవుతుంది. రెండు చేతులకి రకరకాల డిజైన్లలో చాలనట్లు రెండు పాదాలకీ కూడా పారాణి లా అద్ది మా అమ్మ చేత గోరుముద్దలు తినిపించుకోవటమే కాక ఇంట్లో అందరినీ మంచినీళ్ళు తాగించమనో, తల్దకింద దిండు సరిగా సర్దమనో, బారెడు జడని కుడి భుజం మీంచి ఎడమ భుజం మీదకి మార్చమనో రకరకాలుగా ఆజ్ఞాపించి మరికొంచెం గారాబం సాగించుకుంటూ ఉండేది.

తెల్లవారకముందే ఇంటి వెనక వేడినీళ్ళ బాయిలర్ వెలిగించి అందర్నీ హడావుడిగా నిద్ర లేపి నిద్రమత్తు పూర్తిగా వీడకుండానే కుంకుడురసం తో తలంటి (నా షాంపూ దాచేసి మరీ), తడి ఆరని జుట్టు ఒకపక్క మా మేనత్త పట్టుకుంటే ఏ విఠలాచార్య జానపద సినిమా లో లాగా మరోపక్కనించి మా అమ్మ నిప్పుల మీద సాంబ్రాణి వెయ్యగానే గుప్పున గదంతా ఉక్కిరిబిక్కిరిగా వ్యాపించే సువాసన నా జ్ఞాపకాల్లో ఇంకా సజీవంగా ఉంది.

మా ఊరిని ఆనుకు ముత్తుపల్లి అనే మరో చిన్నఊరు ఉంది. అక్కడ బడిలో పనిచేసే మాస్టారు సత్యనారాయణ గారు మా ఇంటి పురోహితులు. గుండ్రని గోధుమ బొట్టు మధ్యన కుంకం ధరించి పచ్చని శాలువాతో ప్రసన్న వదనం తో మితభాషణ తో ఉండే సత్యనారాయణ గారంటే మా అందరికీ ఎంతో గౌరవం. పూజ చేయటానికి ఉదయం ఆయన తన చిన్న చేతి సంచితో రాగానే సగం పండగ వాతావరణం వచ్చేది. మా ఇంటిముందు ఉండే తెలుగు లెక్చరర్ శాస్త్రి గారికి రకరకాల రంగుల గులాబీలు పెంచటం సరదా. వైదేహీ, మైథిలీ అని మా ఇద్దర్నీ పిలిచి ఒకే గులాబిపువ్వు ఇచ్చి తమాషా చూడటం ఆయనకి నిత్యకృత్యం. ఉగాది రోజు పూజకి మాత్రం చంద్రకాంతలు, మల్లెలు, నందివర్ధనాలు, కాశీ రత్నాలు, చేమంతి, గులాబీలు వగైరా పూలు అందంగా బుట్ట నిండా సర్ది ఇచ్చేవారు.

పూజ మొదలైనప్పుడు లేకపోయినా పూజ చివరలో మంత్రపుష్పానికి మాత్రం ఎక్కడ ఉన్నా పిల్లలందరూ హాజరు కావాలని నాన్నగారి ఆజ్ఞ కొద్దిగా ఆలస్యమైనా భృకుటి ముడిచి చురుకుగా చూసే నాన్నగారి చూపులు తప్పించుకుంటూ వచ్చి మంత్రపుష్పం స్వీకరించేవాళ్ళం. నేను మా చెల్లి మా ఇంటి నిండా తట్టెడు పూలున్నా శాస్త్రి గారిచ్చిన గులాబి పువ్వు మంత్రపుష్పం అప్పుడు ఎవరి చేతిలోకి వస్తుందా అని చూస్తూ ఉండేవాళ్ళం. ఇవేమీ తెలియని మా పురోహితులు మాత్రం అమాయకంగా "రాజాధి రాజాయ ప్రసహ్య సాహినే" అని చదువుకుంటో యాంత్రికంగా పువ్వులు మా చేతిలో పెట్టేవారు. మంత్రపుష్పం తర్వాత ప్రదక్షిణం, తీర్థప్రసాద సేవనం అయ్యేసరికి వేసవి తీవ్రత తో పాటు ఆకలి తీవ్రత కూడా తెలిసేది. తర్వాత లేత అరిటాకులలో (పూజ జరిగిన రోజు అరిటాకులలో మాత్రమే తినాలని మా అమ్మగారి నిబంధన) అమ్మ వడ్డించిన రకరకాల వంటకాలు చూడగానే "ఇప్పుడు ఇవన్నీ తినాలా" అని నీరస పడే నన్ను, చెల్లిని "తినటం కూడా చేతకాదు" అని మురిపెం గా కోప్పడే అమ్మ చేతి అక్షింతలతో భోజనం పూర్తి చేసేవాళ్ళం.

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*
**(908) 822-1181**

*OPEN - Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

సాయంత్రం అమ్మ నాన్న గారు టి.వి. లో పంచాంగశ్రవణం అనే ప్రోగ్రాం చూస్తుంటే మేము మాత్రం ఫ్రెండ్స్ తో కలిసి కబుర్లతో కాలక్షేపం చేసేవారం.

ఒకసారి ఉగాదికి గుంటూరు అరండల్ పేట లో ఉన్నపుడు దగ్గరలో ఉన్న మోహన రంగనాయక స్వామి గుడిలో ఓ పదేళ్ళ పాప గుడిప్రాంగణం లో పూసిన పచ్చగన్నేరు పూలు, మల్లెపూలు కలిసిన మాలని అలంకరించుకుని చిద్విలాసంగా శయనించిన స్వామి ముందు "కొలువైతివా రంగ శాయి, కొలువైన నిను చూడ కలవా కన్నులు వేయి" అంటూ ఎంతో అందంగా నాట్యం చేయటం ఇంకా గుర్తు. ఎందుకో గుడి అనగానే వంపుతిరిగిన లేతకొమ్మలతో వాలిన పచ్చ గన్నేరు చెట్టు, కొద్దిగా పచ్చగామారిన మెట్లతో ప్రశాంతంగా కనిపించే ఓ చిన్న కోనేరు, కోనేటి నీటిలో సన్నగా తేలే పచ్చగన్నేరు పూలు గుర్తుకి వస్తాయి.. అసోసియేషన్ ఆఫ్ ఐడియాస్.

ఉగాదితో ప్రారంభమైన పండగ వాతావరణం శ్రీరామ నవమి వరకూ కొనసాగి పందిళ్ళు, నాట్యప్రదర్శనలతో మండువేసవి వచ్చేసరికి అంతమయిపోయేది. దీపావళి, దసరా, శ్రీరామనవమి లాగా యావద్భారతం కాకుండా కేవలం ఆంధ్రుల స్వంతమైన తేనెలూరే తెలుగు సంప్రదాయపు సొత్తు మన ఉగాది.

## కన్న పానం కదా

వాళ్ళు కంటి నిండా నిద్రే పోలేదా
కడుపు నిండా తిండే తినలేదో
చెమట చెమట కూడా బెట్టి
నలభయి ఐదు తో భాగించి
నీ కోసం పంపిండ్రు

నడవటానికి కాళ్ళుంటే సరిపోవా
అనుకున్నారు కనకనే
వాళ్ళరెక్కలు కత్తిరించి
నీకతుకు బెట్టి
ఏడు సముద్రాలు
దాటించిండ్రు

ఆకలి కింత గంజి ఉన్నా లేకున్నా
కలల్నిండా నిన్నుమాత్రమే నింపుకోని
వాళ్ళే వత్తులై
వెలుగుతున్రు

నువ్వు నాలుగుడాలర్లు పంపితే
కులుకుదామని కాదు కానీ
ప్రేమగా నోరారా పిలువకపోతవా అని
పూట భోజనం కష్టమైనా
ఐయెస్‌డీలు చేసి నిన్ను విసిగిస్తరు

అమెరిక నుండి
మేడిన్ చైనా వింత వస్తువులు
పంపుతావనికాదు కానీ
కనీసం యాడాది
కోసారి
ఎవరితోనైనా నీ గుర్తులు పంపితే
మురుద్దామనుకున్నరు

వాళ్ళ వంశోద్ధార కమనే కాదు కానీ
సొంత నెత్తురు కదాపాల నవ్వుల్ల
చూసుకుని పత్తి కాయలౌదామనుకున్నరు
వాల్ల మీద కన్న డాలరు మీద
ప్రేమ పెరిగిందని తెల్వక కాదు కానీ
దగ్గరుంటే పేగు సంబంధాన్ని
దినాం చూసుకోవచ్చని
ఉన్నయన్ని యిడిసి పెట్టి
ఎగురుకుంట వచ్చిన్రు
వయసు మీదబడ్డ
నడుములూ మోకాల్లూ
చాకిరీకి క్కిరుమనుకుంటు
వడీ పెడుతున్నా
చిన్నబుచ్చుకోనోల్లు
"వూరోల్ల బుద్ధులూ"
అని నీ కొనుక్కున్న నాజూకుతనం

గడియ గడియకూ విసుక్కుంటే
గుడ్లల్ల నీళ్ళు తీసుకున్రు.

నువ్వు నీకు వీలున్నప్పుడే
పంజరంల పట్టుకుపోయినట్టు
బయటకు తీసుకుపోతే
నలుగురెన్నడూ కూడలేని చౌరస్తాలనూ
అడుగు పెట్టి నడవ లేని రోడ్లనూ
అఫ్‌సోసయి చూసి అదే అదృష్టమనుకుంట
మొండి రెక్కల్ని పునుకుకున్నారు

అవసరాలు తీరినంక
నువ్వు టిష్యు పేపర్ లెక్క విసిరేసినా
వూళ్ల పెంకుటిల్లు ముంగట్నే
పాక్కిలైన వాకిట్లా కూసోని
మల్ల కొడుకెప్పుడొస్తడో నని
ఎదురు చూస్తున్రు.
నీకు నీ పిల్లలకు
అన్నివసతులుచేసేందుకు
ఇంకా తమ
శరీరమ్ల ఎక్కడెక్కడ
జాగ ఉందో చూసుకుంటున్రు!!

**--నారాయణ స్వామి**

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

**DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP**
Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ

Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

***Dedicated & Experienced Associates***

Dr. LOVELY MATHEW
Dr. SHARADA GOWDA
DR. MEERA JOSHI
DR. MILAN KAPADIA
(Male Pediatrician)
DR. KALPANA REDDY KONDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospital |
| Edison: | John F. Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick, NJ 08816
(732) 390-7552

*Monday-Saturday (Day and Evening Hours)*
*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian Languages*

Quiet breeze among the mighty peaks
Originating from whole of the universe
Eternal as they are, the Himalayas
As if to let the known secret open

Ever resonating the sacred sound OUM
Bringing sublime piety and blessed quiet
For those who cared and never felt
Weird to chant nor bored to repeat

Small droplets rolling down the giant slopes
Turning into mighty rivers gushing to the oceans
Gentle trickling mystical sounds,
Intensifying into thunderous roars onward to plains

The Indus, Ganges and the Brahmaputra
Let loose bountiful life forms, and resources aplenty
In peace, health and wealth for life to thrive in glory
Man pleased, wondered and overwhelmed
At the grace through nature that showered
Inspired to know the source of this blessing
Who himself is, that is receiving and enquiring.
All that is visible, sensible in the world, he analyzed

Looked toward Heavens having dissatisfied.
The moon, sun, the stars, and the planets
Gave no clue of the source of benevolence
The one causing the sense of being
Showering loving grace for earthly living
That man was committed to fully knowing

Certain that none outside had the answer valid
Discarded all that mind displayed and selfishness hid
Looked inward himself, opening the ego's lid
Searched for the all causing entity
In adoration, reverence, and devotion
With humility, dedication, and determination.

In time, empowered with wisdom and intuition
Mind and heart molded by revelation
Declared, "Tat Twam Asi", "Aham Brahmasmi"
You are That, I am that "I AM"
Thou art eternal, the universal and the universe
The created, creator and the creation
And thou are in all and all that there is, the only one
The known, knower and the knowledge
The light of awareness, is the cause of all
The source and sustenance in all "being"
The awareness reflected in each moment, always.

Pure awareness, the invisible and un-describable
The causeless cause of the world, the visible
And this world sensible and comprehendible
Both true, holy, complete and inseparable
The visible relatively and the invisible absolutely real
As many worlds as there are minds
Seen integrally but aspects of same one world-mind,
Consciousness, being and existence
Plurality is but a myth, no substance

Having experienced that knowledge in practice
In absolute bliss wished, "all worlds be in peace"
"Shanthi, Shanthi, Shanthi"

Began the Vedic culture and tradition
Millennia ago bringing Vedas into our midst
Following the Indus civilization
In the valleys of Harappa and Mohenjedaro

Over the centuries that followed
Flourished in abundance
Literature, arts, crafts and sciences
Of wealth, health, religion, ethics and politics
Marvels of talent, technique and genius
A religious philosophy and a way of life
Integrating the aspirations and compulsions of life
earthly
With inspiring influence of Spirit heavenly.

Scores of cultures, languages
And religious leanings
Branching off the Vedic culture and language,
Sanskrit
Co-existing, complementing and sharing
Several Hundred-year rule by Moguls and others
Transformed into a tolerant, enriching,
Lasting living experience
Of mutual trust and nobility
Marked by emperors like the Ashoka and the Akbar

Came into this milieu, the British
A new language and a host of new traditions
A whole new way of looking and valuing life
Emphasizing the material and the human
Over the spiritual and the divine

Its might and genius of political acumen
Well applied in the multi-lingual and cultural canvas
Brought to fore the forces of division and diversity
Thousands of kingdoms fell making the British


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
GEMOLOGICAL INSTITUTE OF AMERICA
TACORI
6, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www.sonajewelers.com

The supreme power and ruler of the land.

Came together the people of the subcontinent
Displeasure and discontent raising their intent
To fight for freedom and self rule
United in thought but not yet in action
Before the rule crossed hundred years.

Threatened, challenged and ignored,
A way was found through a great soul discovered
Stood by his means and behind him rallied.
The powers of austere and simple living
Non-violence and quiet non-cooperation
In face of injustice, brutality
Deprivation and humiliation
Through Gandhi won independence.

Painful was the division and separation
Between the two peoples, like brothers till then
The sub-continent divided into two nations
Pakistan and India remained in discord since

Complementing each other replaced by competition
Political compulsions giving rise to suspicion
Distrust and unavoidable wars
Causing hardship and misery in both countries.
Another instance of struggle for material supremacy
Undermining the relevance of spiritual reality.

A vibrant Democracy and a developing economy
A nation turbulent but tolerant in ideology
Over a billion, a sea of humanity
Common roots in ways of life and philosophy
Firm belief in one God, world, and destiny
Wishing peace and rightful place in harmony
For all humans, animals and plants alike

The land of the Vedas and Vyasa
Of Buddha and the Mahatma
Of Mahaveer and Chaitanya
Of Harsha, Akbar and Ashoka
Of Guru Nanak, Kabir and Sankara
Of Meerabhai and Tyagaraja
Of Ramana Maharshi and Ramakrishna
Of Ravi Shankar and Allha Rakha
Of Nehru, Bhabha, Kalaam ,Tata and Birla
To name but a few great men and women
Among hundreds in various fields
Who designed the canvas of today's India
A complex, fascinating compound entity in world community
Of traditional, cultural, social, political and spiritual values
Giving immense capacity to adapt to changing realities of the world

The land
Of wealth and poverty in good measure
Of knowledge and innocence blended in culture
Of spirit of freedom and merit of tolerance
Of courage and humility as national treasure
Of opposites thriving in unity
Where religion, arts, science and technology play their roles
Lending a balanced field for pursuit of individual's goals
And wear-out their karmic costumes
In the shadow of spiritual umbrella held firm and lit with wisdom
Of unknown sources and unrecorded ages
Where the pain in pleasure, and
Pleasure in enduring pain
Well understood, and accepted as a fact of life.

**-- Mohan Vallabhajosula**

### Indian American mathematician is awarded the Abel Prize

The Norwegian Academy of Science and Letters has decided to award the Abel Prize for 2007 to Srinivasa S.R. Varadhan, Courant Institute of Mathematical Sciences, New York. He receives the prize "for his fundamental contributions to probability theory and in particular for creating a unified theory of large deviation".

Probability theory is the mathematical tool for analyzing situations governed by chance. The theory of large deviations studies the occurrence of rare events. This subject has concrete applications to fields as diverse as physics, biology, economics, statistics, computer science, and engineering.

Varadhan's theory of large deviations provides a unifying and efficient method for clarifying a rich variety of phenomena arising in complex stochastic systems, in fields as diverse as quantum field theory, statistical physics, population dynamics, econometrics and finance, and traffic engineering. It has also greatly expanded our ability to use computers to simulate and analyze the occurrence of rare events. Over the last four decades, the theory of large deviations has become a cornerstone of modern probability, both pure and applied.

"Varadhan's work has great conceptual strength and ageless beauty. His ideas have been hugely influential and will continue to stimulate further research for a long time", to quote the Abel Committee.

# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**Our Services Include**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**

**Emergencies seen promptly**

Convenient Hours

Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.

Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500

AMERICAN EXPRESS
Travel Services
Representative

# Shanthi Travel, Inc.

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

**SATYAM SRIKONDA, PRESIDENT**

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.

Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time